ప్రజాశక్తి

శనివారం 3 ఆగస్టు 2024 | 12 | అనంతపురం | శ్రీ సత్యసాయి

సమన్వయంతో సమగ్రాభివృద్ధి

- సాగునీటికి అధిక ప్రాధాన్యత
- స్థానికురాలిగా అంతటా ఆదరణ
- ఐదేళ్లలో అభివృద్ధే అజెండాగా పనిచేస్తాం
- 'ప్రజాశక్తి'తో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

వార్త 7లో

చిన్నారిపై సైకో పైశాచికం

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం రూరల్ మండలం తూముకుంటలో శుక్రవారం నాడు దారుణ సంఘటన చోటు చేసుకుంది. అభం శుభం ఎరుగని ఎనిమిదేళ్ల చిన్నారిని వరుసకు పెదనాన్న అయ్యే వ్యక్తి అతి దారుణంగా కొట్టి, చంపి, పెన్నా నది ఇసుకమేటల్లో పూడ్చిపెట్టాడు. ఈ హృదయ విదారక సంఘటన తీవ్ర కలకలం రేపింది.

మృతి చెందిన చిన్నారి అనిత (ఫైల్ ఫొటో)

వార్త మెయిన్‌లో..

కరస్పాండెంట్ ఆంజనేయులు గౌడ్‌ను తీసుకెళ్తున్న పోలీసులు

బాలికపై లైంగిక వేధింపులు

అనంతపురం జిల్లా కేంద్రంలో ఓ ప్రయివేటు కళాశాల కరస్పాండెంట్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన శుక్రవారం నాడు వెలుగు చూసింది. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కరస్పాండెంట్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. బాలికపట్ల అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

డీజీపీ ద్వారకా తిరుమలరావుతో మంత్రి సవిత

డీజీపీతో మంత్రి సవిత భేటీ

పెనుకొండ : రాష్ట్ర డీజీపీ సీహెచ్.ద్వారకా తిరుమలరావుతో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత భేటీ అయ్యారు. మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం మంత్రి డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. వారు పలు అంశాలపై చర్చించారు.

సిఎం చంద్రబాబు పర్యటన హర్షణీయం

సిడబ్ల్యుసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి

ప్రజాశక్తి-మడకశిర

సిఎం చంద్రబాబు నియోజకవర్గ పర్యటన హర్షించదగ్గ విషయమని సిడబ్ల్యుసి మెంబర్ ఎన్.రఘువీరారెడ్డి తెలిపారు. పట్టణంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎలాంటి హంగూ, ఆర్భాటం లేకుండా సాదాసీదాగా సిఎం పర్యటన చేయడం నిజంగా సాహసోపేతం అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి ప్రజలను తరలించకుండా ప్రభుత్వ దానాన్ని దుర్వినియోగం చేయకుండా తన వంతుగా నియోజకవర్గంలో పర్యటించడం హర్షణీయమన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేస్తే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందన్నారు. పదేళ్ల నుంచి పరిష్కారానికి నోచుకోని ఎన్నో సమస్యలు ఉన్నాయని తాగు, సాగునీరు, పరిశ్రమలు తదితర సమస్యల పరిష్కారానికి సిఎం చంద్రబాబు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

పింఛన్ల పంపిణీలో జాప్యం

నోటీసులు జారీ చేసిన కలెక్టర్

రాయదుర్గం రూరల్ : ఈ నెల 1వ తేదీ పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో జాప్యం కావడంతో జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ సంబంధిత సచివాలయ ఉద్యోగులకు గురువారం రాత్రి నోటీసులు జారీ చేశారు. 1వ తేదీ ఉదయం 6 గంటలకు పింఛన్ల పంపిణీని ప్రారంభించాల్సి ఉండగా 9:30 గంటలైనా ప్రారంభించలేదని స్థానిక అధికారులు సమాచారం ఇవ్వడంతో కలెక్టర్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. మల్లాపురంలో నలుగురికి, రాతిబావివంక, పల్లేపల్లి, జుంజురంపల్లి సచివాలయాల్లో ఒకరికి చొప్పున నోటీసులు జారీ అయ్యాయి. ఆయా గ్రామా ల్లో ఉదయం వెళ్లినప్పటికీ లాగిన్ పనిచేయకపోవడంతో ఆలస్యం జరిగినట్లు సంబంధిత సచివాలయ ఉద్యోగులు వివరణ ఇచ్చినట్లు ఎంపీడీవో అల్లాబకష్ శుక్రవారం తెలిపారు.

గుండుమలలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

మడకశిర రూరల్ : మండలంలోని గుండుమల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్నిశుక్రవారం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆవిష్కరించారు. వారు అంబేద్కర్ సేవలను కొనియాడారు. అలాగే ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దళిత సంఘాలు, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

సమస్యల వలయంలో అంగన్వాడీ కేంద్రాలు!

పీడిస్తున్న భవనాల కొరత.. సకాలంలో అందని బిల్లులు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండల వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని చెప్ప వచ్చు. ప్రధానంగా భవనాల కొరత ఉంది. పలు గ్రామాల్లో సొంత భవనాలు లేక అద్దె గదులు, ఆర్‌డిటి పాఠశాల, పంచాయతీ కార్యాలయాల ఆవరణలో నిర్వహిస్తున్నారు. మరికొన్ని చోట్ల ఆరు బయటే నిర్వహిస్తున్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులు ఇరుకు గదుల్లో అసౌకర్యాల మధ్య ఇబ్బందులు పడు తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మొత్తం 67 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా సొంత భవనాల్లో 29, అద్దె భవనాల్లో 10, ఆర్‌డిటి భవనాల్లో 15 చోట్ల నిర్వహిస్తున్నారు. మిగిలిన కేంద్రాలను అద్దె గదుల్లో నిర్వహిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రం భవనానికి ప్రభుత్వం అద్దె రూ. వెయ్యి చెల్లిస్తుంది. మండల కేంద్రంతో పాటు కొన్ని చోట్ల రూ. వెయ్యికి గదులు దొరికే పరిస్థితి లేదు. దీంతో చిన్న గది తీసుకుని నిర్వహిస్తున్నారు. అలాంటి చోట్ల మధ్యాహ్న భోజనం తయారీకి, నిత్యావసర వస్తువులు నిల్వ ఉంచడానికి సౌకర్యాలు లేక నిర్వాహకులు తల పట్టుకుంటున్నారు. భవ నాలు పాతవి కావడంతో

నిర్మాణంలో ఉన్న భవనం

ఎలుకలు, పందికొక్కుల బెడద కారణంగా చిన్నారులు భయపడు తున్నారు. కొన్ని కేంద్రాలకు నాడు-నేడు ద్వారా సొంత భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనా అనుకూలమైన చోట స్థలం చూపించకపోవడం వల్ల నిధులు వెనక్కి మళ్లినట్లు తెలుస్తోంది. ఇక పౌష్టికాహారం విషయా నికొస్తే చిన్నసైజులో కోడిగుడ్లు సరఫరా

ఆరుబయటే నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రం

చేస్తున్నారని, బియ్యం బస్తాల్లో కోతలు పెడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. నెలలు గడిచినా బిల్లులు మంజూరు కావడం లేదు. తాగునీటి ప్లాంట్ నిర్వహణ ను ఓ ప్రయివేట్ సంస్థకు అప్పగించారు. అయితే ప్రారంభం నాటి నుంచి నేటి వరకూ ఆ ప్లాంట్ సక్రమంగా పని చేయకపోవడంతో చిన్నారులు ఇంటి వద్ద నుంచే నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి అంగన్వాడీ కేంద్రాల్లో నెలకొన్న ఆయా సమస్యలను పరిష్కరించాలని సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మడకశిరకు సిఎం వరాల జల్లు

చంద్రబాబుకు రుణపడి ఉంటాం : ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల

ప్రజాశక్తి-మడకశిర

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు, గుండుమల

తాము అడిగిన వెంటనే మడకశిర నియోజకవర్గానికి వరాలు కురిపించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు రుణపడి ఉంటామని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి తెలిపారు. వారు శుక్రవారం పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం 17 అంశాలను సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆమోదించారన్నారు. అందులో ప్రధానంగా హంద్రీనీవా పథకంలో భాగంగా గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి బైపాస్ కెనాల్ ద్వారా నియోజకవర్గంలోని చెరువులు నింపడం, కాలువల వెడల్పు, గుడిబండ మండలం రాళ్లపల్లి, రొళ్ల మండలం రత్నగిరి వద్ద రిజర్వాయర్ల నిర్మాణం, మడకశిర మండలం ఆర్.అనంతపురం వద్ద 1600 ఎకరాల్లో భారీ పరిశ్రమ ఏర్పాటు, ఉద్యోగ ఉపాధి కల్పన, అమరాపురం కేంద్రంగా వక్క మార్కెట్ ఏర్పాటు, మడకశిర పట్టణం చుట్టూ రింగ్ రోడ్డు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, అగళి మండలంలో పరిశ్రమల ఏర్పాటు, గుండుమల, గుడిబండలో ఆగిన ఎంజెపి భవన నిర్మాణాల పూర్తి, మడకశిరను రెవెన్యూ డివిజన్‌గా గుర్తించి కార్యాలయం ఏర్పాటు, విద్యుత్ లో వోల్టేజీ సమస్యను అధిగమించడానికి 33/11 కెవి సబ్ స్టేషన్ల మంజూరు, పుట్టపర్తి నుంచి ఎన్‌హెచ్-7, ఎన్‌హెచ్-44లను అనుసంధానం చేస్తూ పెనుకొండ, మడకశిర, గుడిబండ, అమరపురం, మండలాలను కలుపుతూ కర్నాటకలోని హిరియూరు నేషనల్ హైవే లింక్ రోడ్డు, గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీ పనులు, రొళ్ల మండలం రత్నగిరి, గుడిబండ మండలం మందలపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గుడిబండలో డిగ్రీ కళాశాల, మడకశిరలో ప్రభుత్వ డిప్లొమా, అగ్రికల్చర్, హార్టికల్చర్, వెటర్నరీలో గ్రాడ్యుయేషన్ కోర్సుల ఏర్పాటు తదితర అంశాలు ఉన్నాయన్నారు. సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నాయకులు మీనాక్షి రామిరెడ్డి, నగర పంచాయతీ కౌన్సిలర్లు నరసింహరాజు, ఉమాశంకర్, హనుమంతు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు భక్తర్‌సాబ్, మీడియా కోఆర్డినేటర్ బేగార్లపల్లి రవికుమార్, జయకుమార్ తదితరులు ఉన్నారు.

కెజిబివి, పాలిటెక్నిక్ కళాశాల తనిఖీ

ప్రజాశక్తి-మడకశిర

మండలంలోని గుండుమల గ్రామంలో ఉన్న కస్తూర్బా బాలికల విద్యాలయ, పాలిటెక్నిక్ కళాశాల లను శుక్రవారం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి సందర్శించారు. కెజిబివిలో విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకు న్నారు. ఎమ్మెల్యే వంట గదిలోకి వెళ్లి విద్యార్థులకు వడ్డించే భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం శు క్రవారం విద్యార్థులకు ఏమి అందిస్తారు అనే విషయా లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. అనంతరం బాలికలతో సమావేశమయ్యారు. శ్రద్ధగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, తదితర విషయాలపై ఆరా తీశారు. వారి వెంట కళాశాల ప్రిన్సిపల్, కెజిబివి బోధన సిబ్బంది ఉన్నారు.

కళాశాల విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



శాకంబరి అలంకారంలో కన్యకా పరమేశ్వరిదేవి

శాకంబరిగా దర్శనమిచ్చిన కన్యకా పరమేశ్వరిదేవి

రాయదుర్గం : ఆషాడ మాసం చివరి శుక్రవారం సందర్భంగా పట్టణంలోని కోటలో వెలసిన శ్రీనగరేశ్వరస్వామి ఆలయంలో కన్యకా పరమేశ్వరిదేవి భక్తులకు శాకంబరి అలంకారంలో దర్శన మిచ్చారు. ముందుగా ఆర్యవైశ్య వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరిదేవిని వివిధ రకాల కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్దఎత్తున ఆలయాన్ని సందర్శించి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

లేపాక్షి : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షల కోసం వచ్చిన సుమారు 60 మంది గర్భిణులకు శుక్రవారం లేపాక్షి ఆలయ కమిటీ ఛైర్మన్ కరణం రమానందన్ పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణులు, రమానందన్ మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE VIJUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 2002 of 2024
Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr. Manager(Law)&Authorized Officer, ...Plaintiff
And
Sri. K.Bhanuchander ...Defendant
To
Sri. K.Bhanuchander S/o. K.Lakshmidevi Aged 27 years, Occ: Business, R/o. H.No.6-23, Ganesh Nagar, KLD Road Papampeta, Ananthapur, Andhra pradesh-515004.
Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs 1,79,710-01 ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 19-08-2024.
In case of your failure to attend before the Court on 19-08-2024 at 10-30 A.M either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.
(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates, Counsel for the Plaintiff, Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా మా కక్షిదారురాలు అయిన యస్:రామలక్ష్మి భర్త:పి.ఉదయ్ భాస్కర్ రెడ్డి డోర్ నెం:13-2-595, శ్రీనివాస నగర్, అనంతపురం గారికి హక్కు అను భవం గల ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని ఏ బ్యాంకులోనైన ఆయకం వుంచి ఋణమును పొందవలెనని అనుకొన్నారు. అయితే ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ పత్రం డాక్యుమెంటు నెం. 2939/2010 తేది: 20/03/2010 యస్.రామలక్ష్మి భర్త:పి.ఉదయ్ భాస్కర్ రెడ్డి అనంతపురం గారి పేరుతో ఉన్న ఒరిజినల్ పత్రంలోని 4వ పేజి అనంతపురం రైల్వే స్టేషన్ ఏరియా జిరాక్స్ సెంటర్ నందు పోగొట్టు కొని పోయినది. ఈ విషయము అనంతపురం 3వ పట్టణ పోలీసు స్టేషను నందు ఫిర్యాదు చేసి వారి నుండి ఒక సర్టిఫికెట్ పొంది వున్నామని తెలిపియున్నారు. కావున తమ వద్ద ఒరిజినల్ పత్రం 4వ పేజి నకలు మాత్రమే ఉన్నదని తెలిపియున్నారు. కావున ఎవరికైన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి గానీ సదరి పత్రం గురించి గానీ ఆక్షేపణలున్నచో ఈ క్రింది ప్రకటన వెలువడిన 10 రోజులలో మాకు తెలుపుగోరుచున్నాము.
షెడ్యూలు
అనంతపురం రి॥డి॥ అనంతపురం సబ్॥రి॥డి కు చేరిన అనంతపురం టౌన్ అనంతపురం నగర పాలక సంస్థ ఏరియాలోని ఆస్తి వివరము.
వార్డు:18, **టి.యస్.నెం:**154/3, **ఎ.సి:**1.41 పైకి, **ఎ.సి:**0.47 పైకి, **ప్లాటు నెం:**3సి,పైకి, **ఎ.సి:**0.02-73 **హెచ్.యస్:**0.011 రెండు ఐటములకు గల ప్లాటుకు ఒకే **చెక్కుబంది:తూర్పు:**33 అ॥రోడ్డు, **దక్షిణం:**ఇదే ప్లాటు పైకి మిగిలిన ప్లాటు, **పడమరం:**ఇదే ప్లాటు పైకి ఈ దినం యస్.రామేశ్వరమ్మకు విక్రయించిన ప్లాటు, **ఉత్తరం:**33 అ॥రోడ్డు.
(By order of the court)
A.SURESH KUMAR, Advocate, Anantapuramu, Cell:9440204098

In The Court of The VII th Addl. District Judge, Cum Judge Family Court, Ananthapuramu
A.S.No:03/2023
Between:
Golla Lavanya ...Appellant
And
Golla Narasamma and Others ...Respondants
Notice to Respondant No:3
R3:Golla Nagesh S/o Late Golla Pothanna, R/at Kadadarakunta Village, Koduru Mandal, Ananthapuramu Dist, Now R/at D.No:6-3, Kalyanadurgam Road, Ananthapuramu.
పై నెంబరు కేసులో 3వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం 30/08/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(By order of the court)
N.R.K.MOHAN, Advocate, Anantapuramu, Cell:9440787100

ఆటోను ఢీకొన్న లారీ

పమాదంలో లోయలో పడ్డ ఆటో

ప్రమాదంలో అక్కడికక్కడే మతి చెందిన నాగమ్మ

- ◆ ఇద్దరు మహిళా కూలీలు దుర్మరణం
- ◆ మరో 15 మందికి గాయాలు
- ◆ పులివెందుల సమీపంలో ఘటన
- ◆ మృతులు, క్షతగాత్రులు తలుపుల వాసులు
- ◆ బాధితులకు కదిరి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్, తలుపుల

తలుపుల మండలం నుంచి కూలీలతో వెళ్తున్న ఆటో కడప జిల్లా పులివెందుల సమీపంలో ప్రమాదానికి గురైంది. ఆటోను లారీ ఢీకొనడంతో ఇద్దరు మహిళా కూలీలు అక్కడిక్కడే మరణించారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం పట్టణంలోని కదిరి రింగ్ రోడ్డుకు కిలోమీటర్ దూరంలో ఉన్న కదిరి రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదం జరిగింది. సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం తలుపుల మండలం బట్రేపల్లికి చెందిన కూలీలు పనుల కోసం పులివెందులకు ఆటోలో బయలు దేరారు. ఆటో పులివెందుల పట్టణ పరిధిలోని కదిరి రోడ్డు మార్గం వద్దకు రాగానే వెనుక నుంచి లారీ వేగంగా ఢీకొంది. ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నాగమ్మ (65) అక్కడికక్కడే మృతిచెందారు. మరో మహిళ కదిరమ్మ (45) కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందారు. ఆటోలోని మరో 15 మందికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పులివెందుల పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని 108 వాహనం ద్వారా పులివెందుల ఏరియా ఆస్పత్రికి తరలించారు. వీరిలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఇదిలా ఉండగా ఆటోను ఢీకొట్టిన డ్రైవర్ లారీతో సహా పరారీలో ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్షతగాత్రులను పరామర్శిస్తున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట

బాధితులను పరామర్శించిన కదిరి ఎమ్మెల్యే కందికుంట

కడప - కదిరి మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న శ్రీ సత్యసాయి జిల్లా తలుపుల మండలం బట్రేపల్లి చెందిన కూలీలను కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ పరామర్శించారు. మృతిచెందిన ఇద్దరు మహిళా కూలీల కుటుంబాలకు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటానని, గాయపడిన వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

తక్కువ ధరకు నాణ్యమైన సరుకులు

జిల్లాలో 51 ప్రత్యేక కౌంటర్ల ద్వారా విక్రయాలు - కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సరసమైన ధరలకు అందించే నాణ్యమైన సరుకుల అమ్మకాలను మరింత పెంచాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు అనంతపురం నగరంలోని రైతుబజార్‌లో రైతు బజార్, పెద్ద సంస్థాగత దుకాణాల వద్ద సరసమైన ధరలలో అందించే నాణ్యమైన సరుకులు అమ్మకం స్టోర్‌ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన సరుకుల అమ్మకాలపై విస్తత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. బయట మార్కెట్ కన్నా తక్కువగా అందించే నాణ్యమైన సరుకులు అమ్మకాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతు బజార్లు మరియు పెద్ద సంస్థాగత దుకాణాల వద్ద తక్కువ ధరలకు నిత్యావసర సరుకులను అందించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 51 ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరసమైన ధరలలో అందించే నాణ్యమైన సరుకుల అమ్మకాలు చేపట్టాలన్నారు. రైతు బజార్‌లో ఎన్ని షాపులు ఉన్నాయి.? ఎన్ని షాపులను లీజుకు ఇచ్చారు..? తదితర వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఉద్యానశాఖ కార్యాలయం తనిఖీ

జిల్లా ఉద్యానశాఖ కార్యాలయాన్ని, ఎపిఎంఐపి కార్యాలయాన్ని, ఉద్యానశాఖ శిక్షణ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాలకు ఐఎస్ఒ 9001:2015 సర్టిఫికెట్‌లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఆర్డీవో వసంత బాబు, డిఎస్ఒ శోభారాణి, ఉద్యాన శాఖ జిల్లా అధికారి నరసింహారావు, ఏపీఎంఐపి పీడీ రఘునాథరెడ్డి, మార్కెటింగ్ ఏడీ సత్యనారాయణ చౌదరి, డిప్యూటీ తహశీల్దార్ పునీత్, రైతు బజార్ అధికారులు పాల్గొన్నారు.

సరుకులను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ఉద్యానవన కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

క్రైం కార్నర్

తమ్ముడు కనిపించలేదని ఫిర్యాదు

పుట్లూరు : మండలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన నారా జయచంద్ర నాయుడు మూడేళ్ల క్రితం నుంచి కనిపించడం లేదని తమ్ముడు నారా చంద్రబాబునాయుడు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు.. సూరేపల్లికి చెందిన జయచంద్రనాయుడు ఆటో మొబైల్ విడిబాగాల వ్యాపారం చేసేవాడు. ఈనేపథ్యంలో వ్యాపారంలో నష్టం వచ్చిందని చెప్పి, ఎక్కడైనా ఉద్యోగం చేస్తానని మెసేజ్ పెట్టి ఇంటి నుంచి వెళ్లిపోయాడని తెలిపారు. అయితే ఎక్కడ వెతికినా కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దుకాణాల్లో చోరీ

గుత్తి : పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో గురువారం రాత్రి రెండు దుకాణాల్లో చోరీ జరిగింది. శ్రీరంగం ఫర్టిలైజర్స్, రోప్ హొటల్లోకి గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి రూ.4వేలు నగదును అపహాకరించుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

నగరంలో సమస్యలు పరిష్కరించండి

ఎమ్మెల్యే దగ్గుపాటికి సిపిఎం నాయకుల విజ్ఞప్తి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం నగరంలో ప్రజలు, మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నాయకులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను కలిసి వివరించారు. శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి ఇతర నాయకులు అర్బన్ కార్యాలయానికి వెళ్లి సమస్యలను విన్నవించారు. డ్రెయినేజీ, తాగునీటి సమస్య, మహదేవ్ నగర్‌లో ఇళ్లపట్టాల సమస్యలు, మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మున్సిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలు తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ కార్మికులు కొన్ని దశాబ్దాలుగా ఇక్కడ నివసిస్తున్నా ఎన్నో సేవలందిస్తున్నా వారికి కనీసం ఇళ్ల పట్టాలు కూడా ఇవ్వకపోవడం చాలా బాధాకరమని సిపిఎం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మీ ప్రభుత్వంలో అయినా వారికి ఇళ్ల పట్టాలు వచ్చే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. సిపిఎం నాయకులు చెప్పిన అంశాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సానుకూలంగా స్పందించారు. వీటిలో కొన్ని సమస్యలు ఇప్పటికే తన దృష్టికి వచ్చాయని, వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. మిగిలిన వాటిపై కూడా మున్సిపల్ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన సిపిఎం నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలేశ్, ఎర్రిస్వామి, కుమార్, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

పామిడి : అనారోగ్యంతో బాధపడుతున్న స్థానిక కొండాపురం గ్రామానికి చెందిన కొడవండ్ల రామాంజనేయులుకు హోటల్ నిర్వాహకుడు దూదేకుల అల్లీపీరా శుక్రవారం సాయం అందజేశారు. రామాంజనేయులు రెండేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని పరామర్శించి నెలకు సరిపడ నిత్యావసర సరుకులు అందజేశారు.

ఆర్థిక సాయం అందిస్తున్న అల్లీపీరా

దాత రామకృష్ణారెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

దాతకు సన్మానం

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

మండలంలోని మల్లాపల్లి జడ్పీ హైస్కూల్ ప్రవేశద్వారం గేటు ఏర్పాటు చేయడానికి బాలన్నగారి పల్లికి చెందిన సమాజ సేవకుడు పోతుల రామకృష్ణారెడ్డి రూ. 1.2 విరాళం అందజేశారు. దీంతో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పోతుల రామకృష్ణారెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు శ్రీచౌడేశ్వరిదేవి జాతర

ప్రజాశక్తి-సోమందేపల్లి

సోమందేపల్లిలో ఆదివారం నిర్వహించే శ్రీచౌడేశ్వరి బోనాల జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షులు డిసి ఈశ్వరయ్య, తొగటవీర క్షత్రియ సంఘం మండల అధ్యక్షులు సిసి హరి, ఎగువింటి రామాంజనేయులు పిలుపునిచ్చారు. పట్టణంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం ఉదయం 8 గంటలకు పెద్దమ్మ దేవాలయం వద్ద నుంచి బోనాలతో ఊరేగింపుగా బయల్దేరి శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఆలయం చేరుకుని పూజలు నిర్వహిస్తామన్నారు. అలాగే అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, హోమాలు, పూజలు నిర్వహించి, మహామంగళ హారతి అనంతరం అన్నదానం చేస్తామన్నారు.

విద్యార్థినిపై లైంగిక దాడి హేయం

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

అనంతపురం నగరంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులుగౌడ్ విద్యార్థినిపై లైంగిక దాడి చేయడం హేయమైన చర్య అని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్ర మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ అతడిపై వెంటనే పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

99 శాతం పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-అమరాపురం

మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ 99 శాతం పూర్తయినట్లు ఎంపిడిఓ భాస్కర్, మండల ప్రత్యేక అధికారి నరసింహమూర్తి శుక్రవారం తెలిపారు. మండల వ్యాప్తంగా 11 గ్రామపంచాయతీల్లో 15 సచివాలయాల్లో ఉన్న 123 మంది సచివాలయ ఉద్యోగులతో 8,654 మంది పింఛనుదారులకు పింఛను సొమ్ము అందజేశామన్నారు. దాదాపు రూ. 3,67,75,000 పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.

ఎస్ఎంసి ఎన్నికల నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి-లేపాక్షి

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల నిర్వహణ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. ఇందులో భాగంగా స్థానిక ఎంఇఒ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై హెచ్‌ఎంలకు అవగాహన కల్పించారు. ఈ నెల 8వ తేదీ ఎన్నికలు నిర్వహించి, అదే రోజు సమావేశం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ నాగరాజు నాయక్, కుళ్లాయప్ప, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నోటిఫికేషన్ పత్రాలు అందజేస్తున్న అధికారులు

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-మడకశిర

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మంజువాణి తెలిపారు. మండలంలోని కె.గుండుమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం డిఎంహెచ్ఒ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. వైద్య, ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయం చేసుకుని ఈ నెల 7వ తేదీ వరకూ ప్రతి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించాలని ఆదేశించారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. తల్లిపాలు అమృతంతో సమానమని, బిడ్డకు రోగనిరోధక శక్తిని పెంచుతాయన్నారు. అలాగే పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు, ఎస్ఎ రైటింగ్ నిర్వహించాలన్నారు. గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ విజయశాంతి, డాక్టర్ వి.శ్రీనివాసులునాయక్, మండల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని జిబిసి కాలనీ, వజ్రాల పేటలోని అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సిడిపిఒ శాంతలక్ష్మి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించాలన్నారు. మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే తాగించాలని, ఏడో నెల నుంచి ఆహారం పెట్టాలన్నారు. రెండేళ్ళ పూర్తయ్యే వరకూ తల్లిపాలు కొనసాగించాలన్నారు. సూపర్వైజర్ పుష్పలత మాట్లాడుతూ తల్లిపాలు తాగించడం వల్ల తల్లికి గర్భాశయ, రొమ్ము క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉండదన్నారు. బిడ్డలో నిమోనియా, ఊబకాయం, నీళ్ల విరేచనాలను నివారించవచ్చు అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, నాగజ్యోతి, తిమ్మక్క, గాయత్రి, లావణ్య, గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

పెనుకొండ : మాట్లాడుతున్న సిడిపిఒ శాంతలక్ష్మి

రొద్దం : తల్లి పాలే బిడ్డకు రక్ష అని ఐసిడిఎస్ సూపర్వైజర్లు అరుణ, సుజాత తెలిపారు. మండలంలోని ఎం.కొత్తపల్లి గ్రామంలో సూపర్‌వైజర్ అనురాధ, పి.రొప్పాల, కలిపి-1, 2 అంగన్వాడీ కేంద్రాల్లో ఎం.సుజాతమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. వారు ముర్రుపాలు, పౌష్టికాహారం, తల్లిపాల ప్రాముఖ్యత, ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి లలిత, ఉపాధ్యాయులు, ఎఎన్ఎం పుష్ప, అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మమ్మ, సాయి లీల, నాగరత్నమ్మ, అరుణమ్మ, భాగ్యమ్మ, ఆశా కార్యకర్త విజయలక్ష్మి, గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

గోరంట్ల రూరల్ : మండలంలోని ఎర్రయ్యగారిపల్లి అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్వైజర్ మాట్లాడుతూ మూఢనమ్మకాలకు తావివ్వకుండా ప్రతి తల్లి బిడ్డకు ముర్రుపాలు కచ్చితంగా ఇవ్వాలన్నారు. తద్వారా బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఎఎన్ఎం చిన్న చెన్నమ్మ, ఎంఎల్‌హెచ్‌పి విజయలక్ష్మి తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. అశోక్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేసుకోవాలని, ప్రసవం తర్వాత అరగంట లోపు ఖచ్చితంగా బిడ్డకు పాలు తాగించాలన్నారు. కార్యక్రమంలో కమ్మవారిపల్లి సర్పంచ్ మణెమ్మ, పంచాయతీ సెక్రటరీ యశోద, అంగన్వాడీ కార్యకర్తలు నంజమ్మ, దళ బయమ్మ, లక్ష్మి, భార్గవి, ఎమ్ఎస్‌కె.మల్లేశ్వరి, బూదిలి సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మడకశిర : తల్లిపాల వారోత్సవాల పోస్టర్లు విడుదల చేస్తున్న డిఎంహెచ్ఒ మంజువాణి, డాక్టర్లు

కళ్యాణదుర్గం : తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరమని ఆర్‌డిఒ రాణి సుస్మిత తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారోత్సవాల గోడపత్రికను ఆర్‌డిఒ రాణిసుస్మిత, సిడిపిఒ లక్ష్మీ ప్రసన్న, వైద్య సిబ్బంది ఆవిష్కరించారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా వారిద్దరి ఆరోగ్యంతో పాటు బిడ్డలో ఎదుగుదల, వ్యాధి నిరోధక శక్తికి దోహదం చేస్తుందని వివరించారు. ఏటా ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. తల్లిపాల ప్రయోజనాలపై గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన పెంచాలని అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తలకు వారు సూచించారు.

కళ్యాణదుర్గం : తల్లిపాలు వారోత్సవ పోస్టర్లు విడుదల చేస్తున్న ఆర్డిఓ రాణి సుస్మిత

విలేకరులతో మాట్లాడుతున్న శైలజానాథ్

ఉద్యోగాల భర్తీలో చట్టం అమలు చేయాలి

మాజీ మంత్రి డా॥సాకే శైలజ నాథ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రాత్మకం అని మాజీ పిసిసి అధ్యక్షుడు సాకే శైలజానాథ్ తెలిపారు. శుక్రవారం నాడు అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో ఈ తీర్పును వెలువరించిందన్నారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని పేర్కొన్న చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు వల్ల ఎస్సీల్లో వెనుకబడిన కులాలకు లబ్ధి చేకూరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై తామే చేశామని ప్రచారం చేయడం మాని ఉద్యోగాల భర్తీలో చట్టం అమలు చేస్తే బాగుంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ వేగవంతానికి కృషి చేసిన మందకృష్ణ మాదిగకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు కాపు గాజుల వాసు, ఓబిసి మాజీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్, ఆంజనేయులు, ఇంద్రావతి ఓబులేసు, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు మురళీ, తదితరులు పాల్గొన్నారు.

మాదిగల 30 ఏళ్ల పోరాటం ఫలించింది

మాజీ ఎమ్మెల్యేలు ఈరన్న, సుధాకర్

ప్రజాశక్తి-మడకశిర

మాదిగల 30 ఏళ్ల పోరాటం ఫలించిందని మాజీ ఎమ్మెల్యేలు ఈరన్న, సుధాకర్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ శుక్రవారం వారు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన మందకృష్ణ మాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి సిఎం చంద్రబాబు ఆ రోజు వేసిన మార్గమే నేడు వర్గీకరణకు దోహద పడిందన్నారు. మాదిగ సామాజిక వర్గంలోని ప్రతి ఒక్కరితో పాటు 59 ఉప కులాలకు మేలు జరుగుతుందన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వం కూడా వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకుందన్నారు. కార్యక్రమంలో గుడిబండ జడ్పిటిసి భూతరాజు, మూర్తి, న్యాయవాది అశ్వత్థనారాయణ, బిహెచ్ రాయుడు, డిహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్. హనుమంతు, టిడిపి నాయకుడు సునీల్ కుమార్, ఈరలక్కప్ప, శివకుమార్ నారాయణ, ఎస్‌హెచ్ రాయుడు, ఎల్‌కె.నరసిం హులు, బి.నాగరాజు, దండోరా నాయకులు పాల్గొన్నారు. అలాగే తాలూకా మాదిగ ఉద్యోగులు విఎన్.మాలింగప్ప రంగనాథ్ నాయకత్వంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచి పెట్టి సంబరాలు చేసుకున్నారు. రాష్ట్ర ఎంఇఎఫ్ కార్యదర్శి కె.భూతన్న మాట్లాడుతూ ఈ విజయం 30 ఏళ్ల ఉద్యమం నడిపిన మందకృష్ణ మాదిగ, అసువులు బాసిన ఉద్యమ వీరులకు అంకితం అన్నారు. కార్యక్రమంలో బి.ఈశ్వర్, తాహిర్‌వలి, లక్ష్మీనారాయణ, కదిరన్న, మద్దిలేటి, సురేష్, నంజప్ప, రంగయ్య, రెహ్మాన్, శివయ్య, నరసింహమూర్తి, గోవిందప్ప, కిషోర్, రామాంజి, నిజలింగప్ప, గోవిందరాజులు పాల్గొన్నారు.

మడకశిరలో ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు ఈరన్న, సుధాకర్, డాక్టర్ సునీల్‌కుమార్, తదితరులు

నార్పలలో ప్రతిజ్ఞ చేస్తున్న ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీలు

పుట్లూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

ఉరవకొండలో మాట్లాడుతున్న అధికారులు

తల్లిపాలతోనే బిడ్డకు రక్ష

ప్రజాశక్తి-నార్పల

అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంలా పని చేస్తామని ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి సూచించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కేసేపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి పాలు తాపడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతందన్నారు. దీనికితోడు బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయన్నారు. కావున పుట్టిన వెంటనే బిడ్డలకు తల్లిపాలనే పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ భారతి, సూపర్‌వైజర్, సునాలిని, కోఆర్డినేటర్ లావణ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడీలతో సిడిపిఒ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రామాంజనమ్మ, రాధమ్మ, నాగలక్ష్మి, ఏఎన్ఎం దివ్య, ఆశావర్కర్లు, హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండలంలోని మడ్డిపల్లి, పుట్లూరు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శాంతమ్మ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టించడం ద్వారా రోగ నిరోదక శక్తి పెరుగుతందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఐశ్వర్య, అంగన్వాడీలు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల్లో వక్తలు

పామిడి : మండలంలోని రామగిరి ఎగువ తండా అంగన్వాడీ సెంటర్‌లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి రాజేశ్వరి, ఏఎన్ఎం నర్మదా, అంగన్వాడీ వర్కర్లు నాగమణి, ఆశా, ధనలక్ష్మి, దీప్తి పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : మండల కేంద్రంలో డాక్టర్ తేజస్విని ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించడం ద్వారా పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరిగి ధృడంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ షర్మస్‌వలి, ఆరోగ్య పర్యవేక్షకులు లక్ష్మీకుమారి, కల్పన, విజయ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నారాయణమ్మ, రామలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు

శింగనమల : తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.ఉమాదేవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సి.బండమీదపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అపోహాలను వీడి అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాటు పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సరోజమ్మ, శ్రీదేవి, అమీదా, హెల్పర్లు నాగ ప్రశాంతి, మస్తాన్ బీ, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరులో మాట్లాడుతున్న వక్తలు

పెద్దవడుగూరు : మండల కేంద్రంలోని మినీ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ ఉషా మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లి పసుపు రంగులోని చిక్కటి పాలు (ముర్రుపాలు) పట్టిస్తే అమృతంలా పని చేస్తామన్నారు. తల్లిపాలు సంపూర్ణ ఆహారం అన్నారు. ఈ కార్యక్రమంలో మినీ అంగన్వాడీ కార్యకర్త సంజీవమ్మ, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయినులు పద్మావతి, సిబ్బంది శారద, బాలింతలు, గర్భవతులు, కిషోర్ బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకటేష్‌నాయక్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సిహెచ్‌ఒ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండీ షఫీ తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రబియాబీ, హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు తులసమ్మ, జయమ్మ, అన్నపూర్ణ, లక్ష్మీకాంత, రామాంజినమ్మ, లక్ష్మీసుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మెగా సప్లిమెంటరీలో పరీక్ష ఫీజు తగ్గించాలి : ఎస్ఎఫ్ఐ

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మెగా సప్లిమెంటరీ రాసే విద్యార్థులకు పరీక్ష ఫీజు తగ్గించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ పరిధిలో 2015 నుంచి 2018 విద్యా సంవత్సరం మొదటిసారిగా మెగా సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. 2015 నుంచి అనేక మంది విద్యార్థులు ఫీజులు చెల్లిస్తూ పరీక్షలు రాస్తున్నా పాస్ కాలేక పోతున్న విషయాన్ని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వర్శిటీ విసితోపాటు రిజిస్ట్రర్లకు వినతిపత్రాలు సమర్పించామన్నారు. ఈనేపథ్యంలో స్పందించిన విశ్వవిద్యాలయ అధికారులు మెగా సప్లిమెంటరీకి నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. అయితే జిల్లా కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పరీక్ష ఫీజును తగ్గించాలని డిమాండ్ చేశారు. అంతేగాకుండా ఫెయిల్ అయిన విద్యార్థుల సౌకర్యార్థం హెల్ప్ డెస్కను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా బాలికల కన్వీనర్ రజిత, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు వైటిసి.రమేష్, వంశీ, సిద్ధూ, గిరి, సహాయ కార్యదర్శి సూర్య, వెంకీ, భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

విలేకరుతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్

డీజిల్‌షెడ్డులో వైద్యశిబిరం

గుత్తి : గుంతకల్లు రైల్వే ఆసుపత్రి గుత్తి రైల్వే హెల్త్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం గుత్తి రైల్వే డీజల్ షెడ్డులో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా రైల్వే అధికారులు, పర్యవేక్షకులు, కార్మికులకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ డీజల్ మెకానికల్ ఇంజనీర్ ప్రమోద్, గుంతకల్లు రైల్వే ఆసుపత్రి వైద్యులు మురళి, సందీప్, అరుణ్‌కుమార్, మధు, గుత్తి రైల్వే హెల్త్ యూనిట్ ఇన్‌ఛార్జి విజయలక్ష్మి, రైల్వే కార్మిక సంఘం నాయకులు

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పెద్దవడుగూరులో 'పొలంబడి'

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

మండల కేంద్రంలోని రైతుసేవా కేంద్రం పరిధిలో ఉన్న పొలంలో సాగు చేసిన కొర్ర పంటపై శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక దిగిబడులు సాధించాలన్నారు. ముఖ్యంగా సేంద్రీయ పద్ధతులను వాడితే తక్కువ రసాయన ఎరువులు వాడకం తగ్గి నాణ్యమైన దిగుబడి పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి ఎడిఎ వెంకట్రాముడు, మండల వ్యవసాయ అధికారిణి మల్లేశ్వరి, ఎఇఒలు రజినీ, సునీత, రైతులు, రైతులు పాల్గొన్నారు.

పొలంబడి కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

కేక్ కోస్తున్న ఎంఆర్‌పిఎస్, ప్రజాసంఘాల నాయకులు

వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అభినందనీయం

పామిడి : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అభినందనీయమని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పును హర్షిస్తూ గురువారం పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్, కొండాపురం అనిల్, మాదిగ ఐక్య సమాజ వ్యవస్థాపక అధ్యక్షులు వంకరాజుకాలువ వెంకటేష్, ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శి ఎంసి.సుంకన్న, ఎదురూరు మల్లికార్జున, నాయకులు లాలప్ప, కొండాపురం వెంకటేష్, కొట్టాల సూరి, గజరాంపల్లి గోవిందు, అంజినాయక్, ఎంసీ నాగరాజు, కొండాపురం మధు, తదితరులు పాల్గొన్నారు.

8న స్కూల్ కమిటీ ఎన్నికలు

పుట్లూరు : మండలంలోని 46 పాఠశాలల్లో ఈనెల 8న కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎంఇఒ శ్రీదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఆయా పాఠశాలల ఆవరణల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరి హాజరై కమిటీ సభ్యులను ఎన్నుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు తరలిరండి

నార్పల : మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో శనివారం నిర్వహించనున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ జన్మదిన వేడుకలకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఆకుల విజయ్ కుమార్ (బాబు) శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో కేక్ కోసిన తర్వాత శ్రీ సత్యసాయి, అనాథాశ్రమం, చెన్నకేశవ వృద్ధాశ్రమంలో అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కావున మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కుళ్లాయప్ప

పెద్దపప్పూరు : చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా అమ్మలదిన్నె కుళ్లాయప్ప ఎన్నికయ్యారు. తాడిపత్రిలోని ఎన్‌జిఒలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోదండరామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడితోపాటు గౌరవాధ్యక్షులుగా దుగుపల్లి వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా యల్లప్ప, కార్యదర్శులుగా రాముడు, ఓబులేసు, ట్రెజరర్‌గా మల్లికార్జున, సభ్యులుగా ఎర్ర నల్లప్ప, నరసింహులు, చిన్న కంబగిరిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కుళ్లాయప్ప మాట్లాడుతూ కళాకారుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

కుళ్లాయప్పను సన్మానిస్తున్న కళాకారులు

ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధికి కృషి

టిడిపి నాయకులు ఆకుల విజయ్‌కుమార్ (బాబు)

ప్రజాశక్తి-నార్పల

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సహకారంతో మండల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని టిడిపి యువ నాయకులు ఆకుల విజయ్‌కుమార్ (బాబు) తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో మండలంలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. ముఖ్యంగా ఇంటి పట్టాల విషయంలో అర్హులకు అన్యాయం జరిగిందన్నారు. ప్రస్తుతం అక్రమ పట్టాలపై విచారణ చేపట్టి అర్హులకు పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పనుల్లో అవినీతిని అరికడతామన్నారు. పింఛన్ల పంపిణీలో కూడా పారదర్శకత చూపుతామన్నారు. ఎక్కువ మంది అనర్హులు సామాజిక పింఛన్లు పొందుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వెంటనే విచారించి అలాంటి పింఛన్లను తొలగించడంతోపాటు రికవరీ చేయిస్తామన్నారు. ఇకపోతే ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మండల అభివృద్ధికి తనదైన శైలిలో చర్యలు తీసుకుంటున్నారన్నారు. అంతే గాకుండా ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధితోపాటు పార్టీ విజయం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకూ న్యాయం చేస్తామన్నారు. ఇందులో ఎలాంటి వర్గాలు, భేదాభిప్రాయాలు లేకుండా ముందుకు సాగుతామన్నారు. ఇకపోతే శనివారం జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీకి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని తెలిపారు.

టిడిపి విజయంలో 'మదమంచి' కీలకపాత్ర

ప్రజాశక్తి-నార్పల

మదమంచి ప్రతాప్‌చౌదరి

1983లో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎవరు నిలబడినా గెలిపించడంతో విశ్రాంత ఉపాధ్యాయుడు మదమంచి గంగప్ప కుటుంబం కీలకంగా పని చేస్తోంది. పార్టీ ఏర్పడి 40ఏళ్లు పూర్తవుతున్నా.. పార్టీనే నమ్ముకుని ఎమ్మెల్యే నుంచి సర్పంచి అభ్యర్థుల వరకూ విజయంలో మదమంచి కుటుంబం కీలకపాత్ర పోషిస్తూ ఉంటుంది. అధిష్టానం అభ్యర్థిగా ఎవరిని నిర్ధారిస్తే వారి నిర్ణయమే శిరోధార్యంగా భావించి మదమంచి విధేయతతో పని చేస్తోంది. పార్టీ అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. వెరవకుండా నాయకులతోపాటు కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ఉంటారు. అయితే కుటుంబ మొత్తం పార్టీ కోసం

పార్టీలో చురుగ్గా పని చేస్తున్న ప్రతాప్‌చౌదరి కుటుంబం

కష్టపడి పని చేస్తున్నా ఇంత వరకూ కనీసం ఒక్క నామినేటెడ్ పదవి కూడా ఇవ్వకపోవడం పట్ల కార్యకర్తలు, ఆయన అభిమానులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగానే 25 ఏళ్లుగా మదమంచి కుటుంబానికి చెందిన ప్రతాప్‌చౌదరి నార్పల మండలంలో టిడిపి అభ్యున్నతికి నిస్వార్థంగా పని చేస్తున్నారు. గతంలో ప్రతాప్‌చౌదరికి మండల కన్వీనర్ పదవి వచ్చినట్లే వచ్చి ఆఖరి నిమిషంలో రాకుండా పోయింది. అయినా ఆయన ఏమాత్రం నిరుత్సాహ పడకుండా పని చేస్తూనే ఉన్నారు. పార్టీ ఎమ్మెల్యేలు కొత్తపల్లి జయరామ్ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వరకూ వారి విజయాల్లో కీలకపాత్ర పోషించారు. చిత్తశుద్ధి కలిగి పార్టీ స్థాపించినప్పటి నుంచి మండలంలో ఇంతవరకూ ఏ పదవీ ఆశించకుండా నిస్వార్థగా కష్టపడి పని చేసిన మదమంచి కుటుంబాన్ని అధిష్టానం గుర్తించాలని మండల నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో చర్చిస్తున్న టిడిపి నాయకులు

తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు

టిడిపి నేత పుల్లారెడ్డి కృతజ్ఞతలు

పుట్లూరు : మండల కేంద్రంలో ఆరు నెలల నుంచి నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాలతో ఎట్టకేలకూ నిధులు మంజూరయ్యాయి. మండలంలో నెలకొన్న నీటి సమస్యపై పుట్లూరుకు చెందిన పుల్లారెడ్డి ఎన్నికల సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు అంబికా లక్ష్మీనారాయణ, బండారు శ్రావణిశ్రీ దృష్టికి తీసుకెళ్లారు. ఈనేపథ్యంలో వారిద్దరూ ఎంపీ, ఎమ్మెల్యేగా గెలవడంతో వారి చొరవతో జెడ్పీ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయించారు. దీంతో ఎంపీ, ఎమ్మెల్యేలకు పుల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఆకుల బాబును కలిసిన ముస్లిములు

నార్పల : మండల కేంద్రంలోని పలువురు ముస్లిం మైనారిటీ లు టిడిపి నాయకులు ఆకుల విజయ్‌కుమార్ (బాబు)ను శుక్రవారం ఆయన నివాసంలో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముస్లిములు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. గతంలో టిడిపి అధినేత చంద్రబాబు హయాంలో ఇమామ్‌లు, మౌజన్‌లకు నెలసరి గౌరవ వేతనాలు మంజూరు చేస్తే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి పూర్తిగా నిలిపివేశారన్నారు. దీంతో ఇమామ్‌లు, మౌజాన్‌ల కుటుంబాలు దయనీయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పేద ముస్లిం మహిళల కోసం టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన దుల్హన్ పథకాన్ని గత ప్రభుత్వ పెద్దలు నీరుగార్చారన్నారు. వెంటనే ముస్లిం మైనారిటీల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం మైనారిటీలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆకుల బాబును సన్మానిస్తున్న ముస్లిములు

టిడిపిలో పట్టున్న నాయకుడు 'పిట్టు'

అధికారం కోసం కష్టపడి పని చేసిన రంగారెడ్డి

ప్రజాశక్తి-నార్పల

మండల తెలుగుదేశం పార్టీలో బండ్లపల్లి పిట్టు రంగారెడ్డి మంచి పట్టు సాధించాడు. టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి, నార్పల మండల కన్వీనర్ బండ్లపల్లి పిట్టు రంగారెడ్డి సేవలు అందించారు. పార్టీ అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. ఏమాత్రం పట్టు వదలకుండా పని చేసిన అసలు, సిసలైన నాయకుడు పిట్లు రంగారెడ్డి అని మండల నాయకులు, కార్యకర్తలు అంటున్నారు. తన సామాజిక వర్గానికి చెందిన వారు, సమీప బంధువులు, స్నేహితులు వేరేపార్టీలో ఉన్నా.. స్నేహం, బంధుత్వం వేర్వేరు అని చాటి చెబుతూ రంగారెడ్డి టిడిపిలోనే కొనసాగుతూ మంచి పట్టు సాధించాడని చెప్పవచ్చు. పార్టీలకు, స్నేహానికి సంబంధం లేదు.. అని అందరితో సత్సంబంధాలు కొనసాగిస్తూ... ఎంతమంది ఎన్ని రకాలుగా వత్తిడి తెచ్చినా.. పార్టీ మారకుండా మండలంలో టిడిపి బలోపేతం కోసం నిస్వార్థంగా, నిర్విరామంగా కృషి చేస్తున్నారని చెప్పవచ్చు. టిడిపిలో రాష్ట్ర, జిల్లా నాయకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ మండలంలో ఎన్ని అంతర్గత విభేదాలు ఉన్నా పార్టీకి అవసరమైనప్పుడు అందరూ నాయకులతో సానుకూల చర్చలు జరిపి ఏకతాటిపైకి తీసుకొచ్చే సమర్థుడు పిట్టు రంగారెడ్డి అని స్థానిక నాయకులు, కార్యకర్తలు చెబుతున్నారు.

బండారు శ్రావణిశ్రీ కి అండగా నిలిచిన 'శివకృష్ణ'

ప్రజాశక్తి-నార్పల

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ విజయానికి మండల పరిధిలోని బొందలవాడ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ మేల్లంపూటి శివకృష్ణచౌదరి సంపూర్ణ సహకారం అందించి అండగా నిలిచారు. శివకృష్ణచౌదరి ఎంతోకాలంగా టిడిపి సానుభూతిపరులుగా ఉంటూ.. జిల్లావ్యాప్తంగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగానే నార్పల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకు ప్రత్యేక ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్నారు. అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గతంలో నార్పల ప్రభుత్వ బాలల పాఠశాలలో మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేశారు. తమ వద్ద ఎంత డబ్బు ఉందనేది ముఖ్యం కాదని, తమ జీవిత కాలంలో ఎంతమందిని ఆదుకున్నామన్నది ముఖ్యమన్నారు. ఇకపోతే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ విజయంలో శివకృష్ణచౌదరి విశేషంగా కృషి చేశారు. ఈయన చేసిన సేవలు మండలంలో టిడిపి విజయానికి ఎంతో ఉపయోగపడ్డాయని చెప్పవచ్చు. కాగా శనివారం పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న బండారు శ్రావణిశ్రీకి శివకృష్ణ చౌదరి శుభాకాంక్షలు తెలిపారు.

'లిటిల్ ఫ్లవర్' ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి

అనంతపురం కలెక్టరేట్ : నగరంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో చిన్నారులపై కరస్పాండెంట్ ఆంజనేయులుగౌడ్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతేగాకుండా చిన్నారుల పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలలో పనిచేసే సిబ్బంది, విద్యార్థులతో పూర్తి వివరాలను తెలుసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని పోలీసులకు సూచించారు.

తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన 'పింగళి'

జయంతి కార్యక్రమాల్లో వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి పింగళి వెంకయ్య అని మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మేయర్ ఛాంబర్‌లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన జాతీయ జెండా రూపకర్తగా పింగళి వెంకయ్య సేవలను స్మరించుకోవడమే కాకుండా భవిష్యత్ తరాలకు వారిసేవలను తెలియచేయాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. భావితరాల భవిష్యత్తు దేశం, సమాజం కోసం ఎంతో మంది మహనీయులు చేసిన సేవలు త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బ్రిటిష్ వారు దేశం నుంచి వెళ్లిపోయి మనమంతా స్వేచ్ఛా వాయువులను పీలుస్తున్నామంటే ఎందరో త్యాగధనులు చేసినటువంటి కషి అని అందరూ గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పివివిఎస్.మూర్తి, డిప్యూటీ మేయర్ వాసంతి, అడిషనల్ కమిషనర్ శ్రీహరిబాబు, కార్పొరేటర్లు బాలాంజనేయులు, కమల్‌భూషణ్, అనిల్‌కుమార్‌రెడ్డి, వెంకటరమణ, శంషుద్దీన్, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి సంగం శ్రీనివాసులు, ఎసిపి హరిప్రసాద్, ఇఇ సూర్యనారాయణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పింగళి వెంకయ్యకు నివాళులర్పిస్తున్న మేయర్ వసీం, కార్పొరేటర్లు, అధికారులు

ఉరవకొండలో పింగళి వెంకయ్యకు నివాళులర్పిస్తున్న వక్తలు

వజ్రకరూరు : జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఉరవకొండలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఎం.లలిత, కార్యదర్శి గౌస్‌సాహెబ్, వార్డు సభ్యులు నిరంజన్‌గౌడ్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో సమగ్రాభివృద్ధి

సాగునీటికి అధిక ప్రాధాన్యత
స్థానికురాలిగా అంతటా ఆదరణ
అభివృద్ధే అజెండాగా పనిచేస్తాం
'ప్రజాశక్తి'తో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

నేతలందరినీ సమన్వయపరచుకుని శింగనమల నియోజక వర్గం సమగ్రాభివద్ధి కోసం రాబోయే ఐదేళ్లు శక్తి వంచన లేకుండా కషి చేస్తా.' అని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆమె నియోజకవర్గ అభివద్ధి, తదితర అంశాల గురించి ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వివరించారు.

ప్ర : కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన మీకు ముందుగా అభినందనలు. గడిచిన ఐదేళ్లు ఈ నియోజకవర్గంలో పర్యటించారు. ఇప్పుడు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మీరు గుర్తించిన ప్రధానమైన సమస్యలు ఏమిటి.?

ఎమ్మెల్యే : శింగనమల నియోజకవర్గం ప్రధానంగా వ్యవసాయాధారిత ప్రాంతం. ఎక్కువ భాగం ఉద్యానవన పంటలు సాగయ్యే ప్రాంతం కూడా ఇదే. రైతులకు సంబంధించి అనేక సమస్యలున్నాయి. ప్రధానంగా సాగునీటికి సంబంధించి నీటి వనరులు పుష్కలంగా ఉన్నా...నీటిని సక్రమంగా అందించే పరిస్థితులల్లేకుండా ఉన్నాయి. మిడ్‌పెన్నార్ డ్యామ్ కూడా తన నియోజకవర్గం పరిధిలోనే ఉంది. ఈ డ్యామ్ నుంచి నీటిని విడుదల చేసేందుకున్న గేట్లు కూడా మరమ్మతులకు నోచుకోకుండా ఉన్నాయి. దక్షిణ మధ్య కాలువ ఆధునీకరణ మధ్యలోనే ఆగిపోయింది. గత ప్రభుత్వంలో ఇవి ఆగిపోయి ఉన్నాయి తిరిగి వీటిని ప్రారంభించే విధంగా ప్రయత్నం చేయాలి.

ప్ర : గత ప్రభుత్వ హయాంలో చెరువులకు నీటి కేటాయింపులు జరిపామంటున్నారు .?

ఎమ్మెల్యే : అదంతా కాగితాల మీదనే జరిగింది. నీరు లేకుండా కాగితాలపై కేటాయింపులు జరిపితే ప్రయోజనమేమిటీ. హంద్రీనీవా ఆరు వేల క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యం పెంచాక ఈ చెరువులకు నీరిచ్చే విధంగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అంటే అవి పూర్తయ్యే వరకు ఈ చెరువులకు నీరు రావు. అందుకే దీన్ని పెద్దఎత్తున ఎన్నికల్లో ప్రచారంగా వైసిపి వాడుకోలేదు. అసలు విషయాలు చర్చకొస్తాయని భావించే.

ప్ర : సాగునీరు కాకుండా మీరు గుర్తించిన ఇతర ప్రధానమైన సమస్యలేమున్నాయి ?

ఎమ్మెల్యే : సాగునీరు కాకుండా బాలిక విద్యపై దష్టి సారించాలని నేను భావిస్తున్నాను. బాలికలు ప్రాథమిక విద్య దశలోనే డ్రాప్ అవుట్స్ అవుతున్నారు. అదే విధంగా బాల్య వివాహాలు జరుగుతున్నాయి. వీటిని నిరోధించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో బాలిక విద్యను ప్రోత్సహించే విధంగా చర్యలు చేపట్టాలని భావిస్తున్నా. ఇవి కాకుండా తాగునీటి సమస్య, రహదారుల నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

ప్ర : నియోజకవర్గంలో ఒక్క పరిశ్రమ లేదు.. యువత ఉపాధి కోసం వలసలు వెళ్లే పరిస్థితి ఉంది ? లెదర్ పార్కు మూతపడింది.?

ఎమ్మెల్యే : అవును. నియోజకవర్గం పరిధిలో ఉపాధి కల్పించే పరిశ్రమ ఏదీ లేదు. తమ ప్రభుత్వం పరిశ్రమల స్థాపనపై దష్టి సారించింది. నియోజకవర్గంలో అనువైన పరిశ్రమలను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తాను. అదే విధంగా యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ మీద ఎక్కువ దృష్టి పెట్టడం జరుగుతుంది. వారికి వత్తి నైపుణ్యాన్ని పెంచే విధంగా కషి చేస్తాం. శింగనమల మండలంలో ఉన్న లెదర్ పార్కు మూతపడి చాలాకాలమైంది. దానికిగల కారణాలను తెలుసుకుని అది వినియోగంలోకి వచ్చే విధంగా కషి చేస్తాను.

ప్ర : ఎమ్మెల్యే అయ్యాక మీకు, టుమెన్ కమిటీకి మధ్య విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీన్ని ఏరకంగా అధిగమిస్తారు ?

ఎమ్మెల్యే : కుటంబమన్నాక విభేదాలుంటాయి. వాటిని సమన్వయపరచుకుని ముందుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాం. కూర్చోని చర్చించి ఏద్కెనా సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకునే ప్రయత్నం చేస్తున్నాను. వారు కూడా కలిసొస్తారని ఆశిస్తున్నాను. ఇలాగుంటే అంతిమంగా పార్టీకి నష్టం జరుగుతుంది. అందరి సమన్వయంతో నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో నడిపించేందుకు సాయశక్తుల కషి చేస్తాను. ఎందుకంటే ఈ నియోజకవర్గం తన సొంత నియోజకవర్గం. ఇప్పటి వరకు ఇక్కడ గెలిచిన వారందరూ బయటి వారే ఉంటూ వచ్చారు. తొలిసారిగా నేను స్థానికురాలిని గెలిచా. ఈ ప్రాంతం పట్ల ప్రత్యే కమైన అభిమానం ఉంది.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్

స్కీం వర్కర్లపై వేధింపులను నిరసిస్తూ 5న ధర్నా

సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్

ప్రజాశక్తి-పెనుకొండ

స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 5వ తేదీ కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఒడిసి మండలంలోని వీరప్పగారిపల్లిలో టిడిపి నాయకుడు ఆంజనేయులు రాజకీయ వేధింపులతో మినీ అంగన్వాడీ కార్యకర్త నాగమణి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపు చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆయనతో పాటు సిఐటియు మండల కోకన్వీనర్ బాబావలి, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి భావమ్మ, ప్రాజెక్టు కోశాధికారి మాబున్నీసా, సెక్టార్ లీడర్లు సావిత్రమ్మ, లక్ష్మీదేవి, సరస్వతి ఉన్నారు.

మలేరియాపై అవగాహన కల్పిస్తున్న అధికారి నాగేంద్రప్రసాద్

వ్యాధి నియంత్రణ మన చేతుల్లోనే

మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నాగేంద్రప్రసాద్

ప్రజాశక్తి-రాయదుర్గం

వ్యాధి నియంత్రణ మన చేతుల్లోనే ఉంటుందని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని ఏడో సచివాలయం పరిధిలో శుక్రవారం 'ఫ్రై డే డ్రైడే' కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం, దోమ పుట్టకుండా, కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడమే దోమ కాటు వల్ల వచ్చే డెంగీ వంటి ప్రాణాంతక వ్యాధులకు శ్రీరామ రక్ష అన్నారు. నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని, కావున మన పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఫ్రై డేని డ్రైడే పాటించడం దోమల నివారణకు ఏకైక మార్గమన్నారు. డెంగీ నియంత్రణలో వ్యాధిని త్వరగా గుర్తించడం, సరైన చికిత్స అందించడం ముఖ్యమన్నారు. తీవ్రమైన జ్వరం, తలనొప్పి, చర్మంపై దద్దుర్లు, తలనొప్పి, కళ్లలో మంటలు, కండరాలు, కీళ్లనొప్పులు, వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని సూచించారు. అనంతరం ప్రజల ఇంటి పరిసరాల్లోని తొట్టెలను పరిశీలించి లార్వా ఉన్న నీటిని తొలగించారు. కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీ ప్రమీల, విజయలక్ష్మి, శానిటేషన్ సెక్రటరీ ఓంకార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన వారిని సన్మానిస్తున్న గ్రంథాలయ సిబ్బంది

రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం

అనంతపురం కలెక్టరేట్ : జిల్లా గ్రంథాలయ సంస్థలో పని చేస్తూ పదవీ విరమణ పొందిన గ్రంథాలయ సిబ్బంది, ఉద్యోగులను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ అధ్యక్షతన శుక్రవారం ఆత్మీయంగా సన్మానించారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు శాలువాలు, పూలమాలలు వేసి సత్కరించారు. ఉద్యోగ విరమణ పొందిన పొందిన వారిలో గుండ్లమడుగు క్రిష్ణయ్య, నెట్టెం ఆంజనేయులు, వేణుగోపాల్ రాయుడు, లక్ష్మానాయక్, వై.ఎఎమ్.డి. సందాని తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

కౌలు రైతులు సిసిఆర్‌సి కార్డులను తీసుకోవాలి

వజ్రకరూరు : కౌలు రైతులు తప్పనిసరిగా సిసిఆర్‌సి కార్డులను తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శుభకర్ సూచించారు. ఉరవకొండ మండల కేంద్రంలోని వెలుగొండ గ్రామ రైతు సేవాకేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి శుభకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డులను పరిశీలించారు. తర్వాత కౌలు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి కౌలు కార్డులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌలు రైతు కార్డులు తీసుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌కె సిబ్బంది శ్రీలీల, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి విరాళం

శింగనమల : మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబ శివారెడ్డి దంపతుల కుమారుడు ఆలూరు విరాట్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అనాథాశ్రమానికి శుక్రవారం రూ.లక్ష విరాళం అందజేశారు. ముందుగా చెరువుకట్టపై ఉన్న షిరిడీ సాయి ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రతి ఏటా విరాళం అందించే నార్పల మండలం కురగానపల్లి గ్రామంలో ఉన్న చిన్న కేశవ అనాథ ఆశ్రమానికి రూ.లక్ష విరాళంగా అందజేశారు.

పంటలను నమోదు చేసుకోవాలి

ఆత్మకూరు : రైతులు సాగు చేసిన ప్రతి పంటనూ అధికారులతో నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని పీ యాలేరు గ్రామంలో రైతులు వర్షధారం కింద సాగు చేసిన ఆముదం, కంది, వేరుశెనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట సాగు చేసిన తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలన్నారు. నమోదు చేయించుకుంటేనే ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారానికి అర్హులు అవుతారన్నారు. అనంతరం మండల వ్యాప్తంగా ఏఏ పంటలు సాగు చేశారనే వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి జి.సుచరిత, వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ

క్రమశిక్షణ ఉంటేనే జీవితానికి సార్థకత

సీనియర్ సివిల్ జడ్జి జి.శివప్రసాద్‌యాదవ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

క్రమశిక్షణ కలిగినప్పుడే జీవితానికి సార్థకత లభిస్తుందని, సామాజిక అంశాలపై న్యాయ విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ అధికార సంస్థ, కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి జి.శివప్రసాద్‌యాదవ్ అన్నారు. శుక్రవారం నగరంలోని హౌసింగ్ బోర్డులో ఉన్న విజయనగర న్యాయ కళాశాలలో మాదకద్రవ్య నిరోధక, ర్యాగింగ్ నిరోధక చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణా రాహిత్యం వల్ల వ్యక్తి వికాసాన్ని కోల్పోయి నేరాలకు పాల్పడే పమాదం ఏర్పడుతుందన్నారు. మాదక ద్రవ్య వినియోగం కూడా ఇందులో ఒకటన్నారు. సోషల్ మీడియా, ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ర్యాగింగ్ వల్ల విద్యార్థి భవిష్యత్తు అంధకారం అవుతుందని న్యాయమూర్తి హెచ్చరించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి జి.శివప్రసాద్‌యాదవ్

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు ఏ.రామిరెడ్డి మాట్లాడుతూ విజయనగర న్యాయ కళాశాలలో మౌలిక సదుపాయాలను విద్యార్థులు సక్రమంగా సద్వినియోగం చేసుకుని ఇతర కళాశాల విద్యార్థులకు మార్గదర్శకం కావాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ హెచ్.రాఘవేంద్రచార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఇంటి పెద్దల సంరక్షణ కరువైన సందర్భాల్లో యువత తప్పుదోవ పట్టే ప్రమాదం ఉందన్నారు. కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమ్య మాదకద్రవ్య నిరోధక చట్టంలోని అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తర్వాత న్యాయమూర్తి జి.శివప్రసాద్‌యాదవ్ కళాశాలలోని లైబ్రరీ, నమూనా న్యాయస్థానం, లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.మహేష్, డిఫెన్స్ లీగల్ ఎయిడ్ సిస్టం డిప్యూటీ చీఫ్ కౌన్సిల్ పి.పెద్దన్న, సీనియర్ న్యాయవాది జి.నరసింహులు, అధ్యాపకులు ఆర్.కల్పన, జె.సోనీ, పివి.నిర్మలాదేవి, నాగరాజు, శివశంకర్‌రెడ్డి, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, ఎం.ఎస్ రాజు
అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం అని టిడిపి ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, ఎంఎస్.రాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ తెలిపారు. శుక్రవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలుకు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలోనే అసెంబ్లీలో తీర్మానం చేసి మాదిగలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని చెప్పారు. వర్గీకరణ వల్ల మాదిగ ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని తెలిపారు. వర్గీకరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను జాతి ఉన్నంతవరకు గుర్తుపెట్టుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుకే చౌదరి, మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, రాష్ట్ర నాయకురాలు రంగా తేజస్విని, సరిపోటి రమణ, డిష్ నాగరాజు, పోతుల లక్ష్మీ నరసింహులు, వెంకటప్ప, కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

3నుంచి జెఎన్‌టియులో సమీక్ష

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు ఇన్‌ఛార్జి ఉపకులపతి సుదర్శన అధ్యక్షతన 3, 5 తేదీల్లో వర్సిటీలోని వివిధ విభాగాల డైరెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వర్సిటీ వర్గాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపాయి. 3న ఉదయం 10:30 నుంచి 6 గంటల మధ్య మధ్య అకడమిక్ ప్లానింగ్ విభాగం, వర్సిటీ పరీక్షల విభాగం, వర్సిటీ ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ సర్వీసెస్ విభాగం, ఓటిపిఆర్ఐ, అకడమిక్ ఆడిట్ విభాగం, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం, అడ్మిషన్స్ విభాగం ఇంటర్నల్ క్వాలిటీ సెల్, ఫారిన్ అఫైర్స్ డైరెక్టర్లతో సమీక్ష చేయనున్నారు. 5. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సెంటర్, స్పాన్సర్ రీసెర్చ్ విభాగం, మేనేజ్‌మెంట్ విభాగం, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, ఇండస్ట్రియల్ రిలేషన్స్, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెల్ విభాగాల్లో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పెండింగ్‌లో ఉన్న పనులు గురించి భవిష్యత్తులో చేయాల్సిన పనుల గురించి సమీక్ష చేయనున్నట్లు తెలిపారు.

పదేళ్లుగా భూ పంపిణీ చేయని ప్రభుత్వాలు

పేదలకు సాగుభూములిస్తే ఉపయోగం
అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
వ్యకాసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

సదస్సులో మాట్లాడుతున్న వ్యకాసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-సోమందేపల్లి

రాష్ట్రంలో గడిచిన పదేళ్లలో ఒక్క ఎకరం కూడా పేదలకు సాగు భూమి పంపిణీ చేయలేదని, ఇది పేద రైతులను పూర్తిగా విస్మరించడమే అవుతుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు విమర్శించారు. సోమందేపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో శుక్రవారం నాడు వ్యకాసం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ అధ్యక్షతన 'భూ సమస్య-ప్రాధాన్యత-వివిధ రాజకీయ పార్టీల వైఖరి' అంశంపై జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పదేళ్ల కాలంలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు పేదలకు ఒక్క ఎకరం భూమి కూడా పంచలేదన్నారు. సంక్షేమ పథకాలు పేదలకు తాత్కాలిక ఉపశమనం మాత్రమే అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఎకరాల పేదల అసైన్డ్ భూములు, సాగులో ఉన్న భూములు అన్యాక్రాంతం అయ్యాయని, వీటిపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి రెండెకరాల సాగు భూమి ఇవ్వాలన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో ప్రతి ఎకరాకు సాగునీరిచ్చి అభివృద్ధికి పాటుపడాలన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేస్తే సరిపోదని, అసైన్మెంట్ చట్ట సవరణను కూడా రద్దు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2003 ప్రాంతాల్లో పేదలు సాగు భూములు, ఇళ్ల స్థలాల కోసం పోరాడుతున్నారన్నారు. పోరాట క్రమంలో గత ప్రభుత్వం పేదలు, ప్రజాసంఘాల నాయకులపై అక్రమంగా బనాయించిన కేసులను తక్షణమే రద్దు చేయాలన్నారు. పేదల సాగు, అనుభవంలో ఉన్న భూములు, ఇళ్ల స్థలాలకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ మాట్లాడుతూ నియోజక వర్గంలోని పేదలు సాగుభూములు, ఇళ్ల స్థలాలు, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కోసం దీర్ఘకాలిక పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు వ్యకాసం సీనియర్ నాయకులు అచ్చమ్మ పతాక ఆవిష్కరణ చేశారు. సదస్సులో వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, సహాయ కార్యదర్శి గంగాధర్, కమిటీ సభ్యులు నారాయణ, వెంకటరాముడు, స్వర్ణలత, వెంకటలక్ష్మమ్మ, నార్సింపల్లి ఆంజనేయులు, ఐద్వా జిల్లా కార్యదర్శి గౌతమి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హనుమయ్య, రమణ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, సిపిఎం మండల కార్యదర్శి రంగప్ప పాల్గొన్నారు.

చిరుద్యోగులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి : సిఐటియు

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్. వెంకటేష్

ప్రజాశక్తి - కదిరి అర్బన్

కూటమి ప్రభుత్వం, నాయకులు చిరుద్యోగులపై కక్ష సాధింపులు మానుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్. వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, ఫీల్డ్ అసిస్టెంట్, కాంటాక్ట్ అవుట్‌సోర్సింగ్, మున్సిపల్ కార్మికులు, యానిమేటర్స్ తదితర కార్మికులపై రాజకీయ వేధింపులు అధికమయ్యాయని అన్నారు. చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5వ తేదీన సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు దాటకనే, జిల్లా వ్యాప్తంగా వివిధ పథకాలలో పనిచేస్తున్న చిరుద్యోగులను రాజకీయంగా వేధిస్తూ అక్రమంగా తొలగిస్తున్నారని విమర్శించారు. టిడిపి నాయకుల వేధింపులు భరించలేక ఓడిసి మండలం వీరప్పగారి పల్లి అంగన్వాడీ కార్యకర్త నాగమణి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. చిరుద్యోగుల పైన వేధింపులు ఆపకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాబున్నీసా, సిఐటియు నాయకులు సాంబశివ, జగన్మోహన్, రామ్మోహన్, ముస్తాక్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఓపెన్‌స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - కొత్తచెరువు

2024 - 25 సంవత్సరానికి గాను ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్లు పొందడానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని డిఇఒ మీనాక్షి తెలిపారు పదవ తరగతికి చేరుటకు 14 సంవత్సరాలు నిండిన వారు అర్హులన్నారు ఇంటర్మీడియట్‌కు చేరుటకు పదవ తరగతి పాసై 15 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. ఈ తరగతుల్లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు ఈనెల 27వ తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవాలన్నారు అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు

పోలీసుల సేవలు వెలకట్టలేనివి : ఎస్పీ

రిటైర్డ్ అధికారుల సన్మాన కార్యక్రమంలో ఎస్పీ, తదితరులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

పోలీస్ శాఖలో వారు చేసిన సేవలు వెలకట్టలేనివని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి. రత్న పేర్కొన్నారు. పోలీస్ శాఖ అంటే క్రమశిక్షణకు మారుపేరని అటువంటి పోలీస్ శాఖలో విధి నిర్వహణలో అందించిన సేవలు మరవలేనివని ఆమె కొనియాడారు. శుక్రవారం శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన సుంకన్న, ఎఆర్ ఎఎస్ఐ నీలకంఠ, నరసింహులును ఎస్పీ సన్మానించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది బాగా పని చేస్తే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్ విష్ణు , ఎఆర్ డిఎస్‌పి విజయ్ కుమార్, ఏవో సుజాత, సూపరింటెండెంట్ సరస్వతి, ఆర్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది, పదవి విరమణ చెందిన పోలీసుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వండి

ప్రజాశక్తి - ముదిగుబ్బ

లరక్షిత తాగునీటి పథకంలో పనిచేసే కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కార్మికులు ఆపార్టీ ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ 24 మందికి 13 నెలలుగా వేతనాలు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా శ్రీనివాసులు, కార్మికులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు పింగళి వెంకయ్య

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ స్మిత

ప్రజాశక్తి - కదిరి టౌన్

జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య చిరస్మరణీయుడని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. స్మిత అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌టిఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెంకయ్య చిత్ర పటానికి అధ్యాపకులు, విద్యార్థులు ఘన నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పింగళి వెంకయ్య స్వాతంత్ర సమరయోధుడిగా, రచయితగా, భూగర్భ శాస్త్ర పరిశోధకుడిగా, సైనికుడిగా గుర్తింపు పొందాడన్నారు. ఆయనను దేశంలోని ప్రతి పౌరుడు స్మరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చరిత్ర విభాగాధిపతి బి. చెన్నారెడ్డి, అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శంకర్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నరసింహాచారి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవండి : ఎమ్మెల్యే

పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సూచించారు. శుక్రవారం కదిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించిన విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రంలో ఎమ్మెల్యే కందికుంట పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశనుండే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికలు రచించుకొని ముందుకు సాగాలనానరు. గమ్యం చేరే సమయంలో కాంపిటేటివ్ పరీక్షల్లో ఒడిదిడుకులు సహజమని ఒత్తిళ్లకు లోనవ్వకుండా ఒడిదిడుకులను తట్టుకొని ముందుకు సాగాలని అన్నారు. గత ప్రభుత్వ హయంలో నాడు నేడు పేరుతో అక్రమాలకు తెరలేపారని ఆరోపించారు. అమ్మ ఒడి పథకం ద్వారా రూ. 15 వేలు ఇస్తామని చెప్పి పాఠశాలల అభివృద్ధి పేరుతో దానిని రూ.13, 500 కుదించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చిన్నికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మండలానికి 45 గోకులాలు మంజూరు

ప్రజాశక్తి బత్తలపల్లి

పాడి పరిశ్రమ,కోళ్ల పెంపకం,గొర్రెల పెంపకం దారుల అభివృద్ధి కోసం మండలానికి 45 గోకులాలు మంజూరైనట్లు వెటర్నరీ ఏడీ శ్రీనివాసులు,పశు వైద్యాధికారి గుర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బత్తలపల్లిలోని పశువైద్యశాలలో వారు మాట్లాడుతూ పశు గణాభివృద్ధికై గోకులాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఎంజిఎన్ఆర్ఇజిఎస్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంజూరు చేయనుందన్నారు. బత్తలపల్లి మండలానికి 45 గోకులాలను కేటాయించినట్లు పేర్కొన్నారు. వీటిలో 23 ఎస్సీ ఎస్టీలకు,22 జనరల్, ఒబిసిలకు కేటాయించినట్లు తెలిపారు. పశువులు, గొర్రెలు, కోళ్ల సంఖ్య ఆధారంగా ఒక్కొక్క యూనిట్‌కు రూ,80వేల నుంచి రూ.2.30 లక్షల వరకు చెల్లింపు జరుగుతుందన్నారు. ఇందులో 10 శాతం రైతు వాటాగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుల కొరకై సమీప పశు వైద్య కేంద్రాలను,రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని ఏడీ శ్రీనివాసులు, డాక్టర్ గుర్నాథ్ రెడ్డి తెలిపారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు

వైద్య శిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి - నల్లచెరువు

మండలంలోని రాజమౌలపల్లి తండాలో వైద్యాధికారులు వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ కల్పన, సిహెచ్ఒ రామచంద్రారెడ్డి గ్రామంలో పర్యటించి పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ టీం సభ్యులు సూపర్వైజర్ సుధాకర్, గాయత్రి, ఎఎన్ఎం ఈశ్వరమ్మ, నారాయణ, మున్నా, శ్రీనివాసులు రెడ్డి, ఆశా వర్కర్ పాల్గొన్నారు అదే విధంగా జిల్లా మలేరియా సబ్‌యూనిట్ అధికారి డాక్టర్ కుళ్లాయప్ప నల్లచెరువు పిహెచ్‌సిని, రాజమోళ్లపల్లి తండాను సందర్శించారు. శానిటేషన్ వాటర్ టెస్టింగును పరిశీలించారు. వైద్య ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. పై కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కల్పన, వైద్యసిబ్బంది లక్ష్మీ నాయక్, రామచంద్రారెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారులు రామాంజనేయులు, బాషా, సూపర్‌వైజర్ సుధాకర్, ఎఎన్ఎం ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పొలంబడి

ప్రజాశక్తి - నంబుల పూలకుంట

మండల పరిధిలోని వెలిచెలమల గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు శుక్రవారం పొలంబడి నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు రైతులకు మేలైన యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ, మండల వ్యవసాయాధికారి వి.లోకేశ్వర రెడ్డితో పాటు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నిబంధనలు తప్పనిసరి

ప్రజాశక్తి - కొత్తచెరువు

.మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు జరుగుతున్నందున ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎంఇఒ జయచంద్ర తెలిపారు ఈ ఎన్నికలలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఒక్కొక్క తరగతి నుండి ముగ్గురు సభ్యులను ఎన్నుకోవాలని అలా అన్ని తరగతులకు ఎస్ఎంసి సభ్యులను ఎన్నుకోవాలని అన్నారు. ఈ ఎన్నికలను ఆయా పాఠశాలల హెచ్ఎంలు ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలకు ప్రాధాన్యత ఉండాలన్నారు ప్రతి ముగ్గురు సభ్యుల్లోనూ ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలన్నారుజ ఈ ఎన్నికలు నిర్వహించాలంటే 50 శాతం మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావాలన్నారు నోటి మాటతో గాని చేతులెత్తడం ద్వారా గాని రహస్య విధానం ద్వారా గాని నిర్వహించాలన్నారు. ఇందులో ఎన్నికైన వారు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

ప్రజాశక్తి - తలుపుల

పులివెందుల సమీపంలో నామాల గొంది వద్ద చోటు చేసుకున్న ఆటో ప్రమాదంలో ఇద్దరు మహిళా కూలీలు మృతిచెందారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఘటనాప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం కడప రిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ లక్ష రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తలుపుల మండలం బట్రేపల్లికి చెందిన ఇద్దరు కూలీలు మృతి చెందడం, మరో పదిమంది తీవ్రంగా గాయపడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ తరపున లక్ష రూపాయలు అందజేస్తామన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు.

బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం

రైతులపై అదనపు రెన్యూవల్ భారం

స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా అగ్రికల్చర్ కార్యాలయం (ఇన్‌సెట్‌లో జయరామిరెడ్డి అనే రైతు మే నెలలో వడ్డీ కట్టిన రశీదు)

ప్రజాశక్తి-కదిరి టౌన్

సకాలంలో వర్షాలు లేక పెట్టిన పెట్టుబడులు రాక వ్యవసాయం అనే జూదంలో రైతులు తీవ్ర అప్పుల ఊబిలో చిక్కుకొని తీవ్రంగా నష్టపోతున్నారు. అలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో బయట వ్యక్తులను ఆశ్రయిస్తే రూ.3 వడ్డీ చెల్లించలేక పంట పెట్టుబడి సాయం కోసం రైతులు బ్యాంకులను ఆశ్రయిస్తుంటారు. అప్పులు తీసుకునే రైతులకు సహకరించాల్సిన బ్యాంకర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారిపై అదనపు భారం మోపేలా వ్యవహరిస్తున్నారు. గతేడాది మే నెలలో తీసుకున్న రుణానికి రెన్యువల్ చేయడం కోసం వడ్డీ చెల్లించినా బ్యాంక్ ఉద్యోగులు సకాలంలో రెన్యువల్ చేయకపోవడంతో రైతులకు నష్టం జరిగింది. దీంతో ఏమి చేయాలో పాలుపోక రైతులు తలలు పట్టుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... కదిరి పట్టణంలోని వ్యవసాయ వాణిజ్య బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎడిబిలో కదిరి పరిసర మండలాల నుంచి దాదాపు 4000 మంది దాకా రైతులు వ్యవసాయ పంట పెట్టుబడి కోసం పంట రుణాలు తీసుకున్నారు. వారు తీసుకున్న పంట రుణాల రెన్యువల్‌కు సంబంధించి సకాలంలో గత మే నెలలో బ్యాంక్ వద్దకు వెళ్లి వడ్డీ చెల్లించారు. బ్యాంకులో పనిచేస్తున్న ఫీల్డ్ ఆఫీసర్ అవకతవకలకు పాల్పడడంతో ఆయన సస్పెండ్ అయ్యారు. ఫీల్డ్ ఆఫీసర్ లేకపోవడంతో అప్పట్లో రైతులకు సంబంధించిన బ్యాంకు రుణాల రెన్యువల్ ఆగిపోయింది. దీంతో రైతులు రెన్యువల్‌కు వడ్డీ చెల్లించినా ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. ఈ నేపథ్యంలో మళ్లీ రెన్యూవల్ చేసుకోవాలంటూ బ్యాంకు నుంచి రైతులకు ఫోన్ ద్వారా సందేశాలు వస్తున్నాయి. కొందరు రైతులు అప్పట్లోనే తాము రెన్యూవల్ కోసం డబ్బులు చెల్లించామని బ్యాంకు ఉద్యోగులను ప్రశ్నిస్తున్నా వారి నుంచి సరైన సమాధానం రావడం లేదు. ఆన్‌లైన్‌లో రైతుల రుణాల రెన్యూవల్ వడ్డీ జమకాకపోవడంతో ప్రస్తుతం ఒక్కో రైతు అదనంగా రెండు నెలల కాలానికి దాదాపు రూ.2 నుంచి రూ.3వేల వరకు వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం జరిగేలా బ్యాంకు అధికారుతో మాట్లాడాలని రైతులు కోరుతున్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

పట్టణంలోని ఐదవ వార్డుకు చెందిన దేవక్క (70) పక్షవాతంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు రాజారెడ్డి, మంత్రి ముఖ్యఅనుచరుడు హరీష్ మృతదేహాన్ని సందర్శించారు. మృతురాలి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

ఘనంగా జ్యోతుల ఉత్సవం

ప్రజాశక్తి-హిందూపురం

మున్సిపల్ పరిధిలోని ఆటోనగర్‌లోని మధుగిరి మారెమ్మ అమ్మవారి జ్యోతుల ఉత్సవాన్ని శుక్రవారం స్థానికులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

4న ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని మాధవ్ నగర్‌లో గల సత్యసాయి భజన మందిరంలో ఈ నెల 4న ఉచిత రక్తనాళాల వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హైదరాబాదుకు చెందిన ఏషియన్ వాస్కులర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జిల్లాలో పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలను శుక్రవారం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో జాతీయ రహదారులు, ఇతర రహదారి మార్గాల్లో సాయంత్రం వేళల్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. రాత్రి వేళలో పెట్రోలింగ్ ముమ్మరం చేస్తూ అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరించారు.

అంతర్జాతీయ పోటీలకు బాలాజీ స్కూల్ విద్యార్థి

ప్రజాశక్తి - నల్లమాడ

మండల కేంద్రంలోని పాత బాలాజీ స్కూల్ విద్యార్థి తాహీర్ అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. జపాన్ దేశంలో జరిగే అంతర్జాతీయ జంప్ రోప్ పోటీలకు ఈ విద్యార్థి ఎంపికయ్యాడు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వెంకటరెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో ఐదవ రాష్ట్ర స్థాయి జంపింగ్ రూప్ పోటీలు జులై 27 నుండి 28 వరకు జరిగాయన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనపర్చిన తమ పాఠశాల విద్యార్థి తాహీర్ అంతర్జాతీయ స్థాయి జంపింగ్ రూప్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యాడని పాఠశాల పిఇటి హనీఫ్ తెలిపారు. ప్రతిభా విద్యార్థిని డైట్ డైరెక్టర్ వెంకటరెడ్డి అభినందించారు.

ఆశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని తిక్క నారాయణస్వామి ఆశ్రమంలో సబ్‌జైలు సూపరింటెండెంట్ వీరబ్రహ్మారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ మేరకు ఆయన తన కుమార్తె నేహారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీర ఈసందర్భంగా శ్రీకృష్ణ చైతన్య భక్త భజన మండలి వారు వీరబ్రహ్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

11న ఉచిత కంటివైద్యశిబిరం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 11న ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహా, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా వారు స్థానిక సాంస్కృతిక మండలిలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కంటివైద్యశిబిరానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణములోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఈ నెల 11న వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. రోటరీ క్లబ్, బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, సత్రశాల ప్రసన్నకుమార్, బివి. చలం తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ఏపీ జిల్లా టూరిజం వారు నిర్వహించే పోస్టర్ డిజైనర్ పోటీలలో ఆసక్తి గలవారు పాల్గొనాలని కలెక్టర్ టిఎస్. చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పోస్టర్ డిజైన్ కు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పర్యాటక ప్రదేశాల ప్రాముఖ్యత తెలుపుతూ పోస్టర్లు వినూత్న రీతిలో రూపొందించి గెలుపొందిన వారు రూ. 10వేల బహుమతిని పొందవచ్చన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా పర్యాటక కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈనెల ఐదు లోపు డిజైన్ ను సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, పర్యాటక జిల్లా అధికారి విజయ్ కుమార్, ప్రతాప్ రెడ్డి, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

టిడిపి దాడులపై ఎస్పీకి ఫిర్యాదు

ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న బాధితులు

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

శ్రీ సత్యసాయి జిల్లాలో ఇటీవల వైసిపి నాయకులపై టిడిపి నాయకులు జరిపిన దాడులపై మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆమె బాధితులు, వైసిపి నాయకులతో కలిసి జిల్లా ఎస్పీని ఆయన కార్యాలయంలో శుక్రవారం కలిశారు. రొద్దం, పరిగి, సోమందేపల్లి తదితర మండలాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన దాడిలో వైసిపి నాయకులు, కార్యర్తలు తీవ్రంగా గాయపడ్డారన్నారు. గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందిన నాయకులు, కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని విమర్శించారు. దాడికి పాల్పడిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా కేసులు కూడా నమోదు చేయలేదని ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లారు. ఇప్పటికైనా స్పందించి దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని కోరారు.

పురాతన భవనంలో గ్రామ సచివాలయం

రేడియో స్టేషన్ భవనంలోనే కార్యకలాపాలు

తనకల్లు గ్రామ సచివాలయం

ప్రజాశక్తి - తనకల్లు

మండల కేంద్రమైన తనకల్లు గ్రామపంచాయతీ కార్యాలయం పురాతన, శిథిలావస్థకు చేరిన గదిలో నిర్వహింపబడుతోంది. సుమారు 70 సంవత్సరాల క్రితం నిర్మించిన అప్పటి రేడియో స్టేషన్ భవనంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఉంది. గ్రామ సర్పంచి, సిబ్బంది ఆ ఇరుకు గదుల్లోనే విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వాలు మారిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మాత్రం పట్టించుకోలేదు. తమ సమస్యలను చెప్పుకోవడానికి వచ్చే ప్రజలు కనీసం కూర్చోవడానికి గాని నిల్చుకోవడానికి కాని లేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గత ప్రభుత్వం గ్రామ సచివాలయాల పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద పెద్ద గదులతో సచివాలయాలను ఏర్పాటు చేసింది. అక్కడ గ్రామ సర్పంచ్ తో పాటు పంచాయతీ కార్యదర్శికి ప్రత్యేక గదులు ఏర్పాటు చేసింది. అయితే సుమారు 17వేల పైచిలుకు జనాభా ఉన్న తనకల్లు మేజర్ పంచాయతీ కార్యాలయం మాత్రం ఒకే గదిలో ఉంది. గతంలో రేడియో స్టేషన్ కోసం ఏర్పాటుచేసిన ఆ గదిలోనే గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. గతంలో పంచాయతీ కార్యాలయం ముందు భాగంలో రెండు గదుల నిర్మాణాన్ని చేపట్టి గోడలకే పరిమితం చేశారు. పంచాయతీ కార్యాలయ ఆవరణంలో పారిశుధ్య కార్మికులు చెత్త బండ్లు, ట్రాక్టర్లు తదితర సామాగ్రి ఉంచడానికి కూడా స్థలం సరిపోవటం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డుపై మురుగునీరు

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలో పలు వీధులలో మురుగునీరు రోడ్డుపై పొంగిపొర్లుతోంది. మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు సాయి నగర్, పట్టణంలోని స్టేట్ బ్యాంక్ వీధిలో ఈ డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతోంది. ఈ సందర్భంగా పట్టణ వాసులు మాట్లాడుతూ డ్రైనేజీ మెయిన్‌హోల్ నుంచి మురుగునీరు రహదారులపై ప్రవహిస్తుంటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. తరచూ డ్రైనేజీ నీరు వీధులలో ప్రవహిస్తున్నా అధికారులు పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా శాశ్వత పరిష్కారం చూపడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

రోడ్డుపై నిలిచిన మురుగునీరు

హామీలను నెరవేర్చండి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ఎన్నికల సమయంలో ముస్లిములకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా చూడాలని ధర్మవరానికి చెందిన సత్యసాయిజిల్లా ముస్లిం మైనార్టీ డెవలెప్మెంట్ అసోషియేషన్ సభ్యులు ఎంపీ బీకే. పార్ధసారధిని కోరారు. ఈ మేరకు సత్యసాయిజిల్లా ముస్లిం మైనార్టీ డెవలెప్మెంట్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రోషన్ జమీర్, ధర్మవరం నియోజకవర్గ అధ్యక్షులు దాదాపీర్, సభ్యులు శుక్రవారం అనంతపురంలో ఎంపీ బీకే పార్ధసారధిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల సమయంలో ముస్లింలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

రోగులకు భోజనం అందజేత

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

శ్రీ సత్య సాయి సేవా సమితి నిర్వాహకులు స్థానికప్రభుత్వ ఆసుపత్రిలోని 360 మంది రోగులకు భోజనపు ప్యాకెట్లను ఆసుపత్రి వైద్యులు, సిస్టర్ల చేతుల మీదుగా శు క్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవాసమితి కన్వీనర్లు మాట్లాడుతూ రోగులకు సేవ చేయడంలోనే ఎంతో సంతృప్తి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి, ఆసుపత్రి సిబ్బంది, 27 మంది సేవా దళ్ సభ్యులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పర్యవేక్షించాలి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా తరచూ పనులను పర్యవేక్షించాలని ఎంపీడీవో నాగేశ్వర రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. శు క్రవారం ఫ్రైడే - డ్రై కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు నిర్వహించాలని కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఇంటింటికి వెళ్లి సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు పెరగ కుండా ఆయిల్ బాల్స్ వెయ్యటం , బ్లీచింగ్ పౌడర్ చల్లించ లాంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి వెంగలమ్మ చెరువు ,చెర్లోపల్లి గ్రామాలను సందర్శించి డ్రై డే - డ్రై డే కార్యక్రమాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్డి అశోక్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిజంలో డాక్టరేట్ పొందడం అభినందనీయం

ఈశ్వర్‌ను సన్మానిస్తున్న పాత్రికేయులు

ప్రజాశక్తి-హిందూపురం

జర్నలిజం వృత్తిలో డాక్టరేట్ పొందడం అభినందనీయమని సీనియర్ పాత్రికేయులు పేర్కొన్నారు. గోరంట్లకు చెందిన సీనియర్ పాత్రికేయులు ఈశ్వర్‌కు తమిళనాడులోని ఏషియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ తో పాటు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం హిందూపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టరేట్ పొందిన ఈశ్వర్‌ను ప్రెస్ క్లబ్ లో పాత్రికేయులు ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందించారు. ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు రాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ప్రకాష్, గౌరవ సలహాదారులు సురేష్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు షబ్బీర్, సీనియర్ పాత్రికేయులు ప్రకాష్, ఆదర్శ రైతు గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయవృత్తిలో ఈశ్వర్ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారన్నారు. గత ప్రభుత్వ కాలంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాశారని, అతనిపై దాడులు సైతం జరిగాయన్నారు. వృత్తిధర్మాన్ని గౌరవించి ఎన్నో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చారన్నారు. దీంతోపాటు పాత్రికేయులకు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి తమిళనాడుకు చెందిన ఏషియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేట్ అందించడం అభినందనీయమన్నారు. ఇతని ఆదర్శంగా తీసుకొని పాత్రికేయ మిత్రులందరూ పరిశోధనాత్మకమైన కథనాలు రాసి ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్, అలీపీరా, సీనియర్ పాత్రికేయులు చంద్రశేఖర్ రెడ్డి, దాసప్ప, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాత్రికేయులతో పాటు రైల్వే ఎస్ఐ బాలాజీ నాయక్, చారుకీర్తి తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసిస్తే ఉన్నతశిఖరాలను అధిరోహించవచ్చునని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీకాంతరెడ్డి, చైర్మన్ బండివేణుగోపాల్ అన్నారు. ప్రభుత్వం జూనియర్ కళాశాలకు సరఫరా చేసిన నోటుపుస్తకాలను, బ్యాగులను శు క్రవారం విద్యార్థులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.జ

ఘనంగా పల్లె సింధూర జన్మదిన వేడుకలు

పుట్టపర్తిలో కేక్ కట్‌చేస్తున్న నాయకులు

ముదిగుబ్బలో కేక్‌కట్‌చేస్తున్న అధ్యాపకులు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర జన్మదిన వేడుకలను టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. శు క్రవారం పట్టణంలోని హనుమాన్ సర్కిల్ లో తెలుగు యువత నాయకులు రామ్ లక్ష్మణులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి, ఐ టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొత్తపల్లి జయప్రకాష్, నాయకులు బేకరీ నాయుడు, గంగాధర్, నాగభూషణ, బివి. ప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తీరుకూడలిలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మల్లిరెడ్డి, నాయకులు సుబ్బారెడ్డి, వెంకట రాముడు, మాజీ ఎంపీపీ బాలు, మీసాల మురళి, మంజు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని ఎస్‌డిఆర్ఆర్ డిగ్రీ కళాశాల సిబ్బంది పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ : పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర జన్మదిన వేడుకలను శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు , రషీద్ ఖాన్, ఎస్ కేశవరెడ్డి, ఎం. రవికుమార్, ఎన్.శ్రీనివాసులు, మంజునాథ్ రెడ్డి, మణికుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు

విద్యార్థి సంఘాల నాయకులు

ఐక్యత చాటుతున్న నాయకులు

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి దశలవారీగా ఉద్యమాలు చేపడతామని వామపక్ష సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో వామపక్షాల అనుబంధ విద్యార్థి సంఘాల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేరుకు మాత్రమే రెండేళ్ల క్రితం శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పడిందన్నారు. అయితే గత ప్రభుత్వం విద్యార్థులకు ఉపయోగపడే యూనివర్సిటీ, మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయలేదన్నారు. కనీసం ఈ ప్రభుత్వమైన విద్యార్థుల కోసం జిల్లా స్థాయిలో ఉండాల్సిన విద్య కేంద్రాలు నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై విద్యార్థులలో చైతన్యం తీసుకువచ్చి దశలవారీగా ఉద్యమాలు చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్ కుమార్, పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు మంజుల, నరేంద్ర, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నర్సింహులు, నిరంజన్, పోతులయ్య, పృథ్వీ, అవినాష్ పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

ప్రజాశక్తి - బుక్కపట్నం

తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరమని ఐసిడిఎస్ పీడీ గాయిత్రి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కౌసల్య సాయి, వైద్యాధికారి సునీల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : తల్లి పాలలో రోగ నిరోధక శక్తి లభిస్తుందని డిప్యూటీ డిఎంహెచ్ఒ సెల్వియా సా ల్మాన్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు, గర్భిణులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నజీర్, డాక్టర్ శైలజ, డాక్టర్ వెంకటేశులు, డాక్టర్ హరి శ్రీనివాస్, హెల్త్ కౌన్సిలర్ వెంకటరమణమ్మ, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి బత్తలపల్లి

తాడిమర్రి మండలం చిన్నచిగుళ్లరేవు, బత్తలపల్లి మండలం గొరెశలపల్లి సమీపంలోని చిత్రావతి నది పరివాహక ప్రాంతం నుంచి శుక్రవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు బత్తలపల్లి ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. తమకు అందించిన సమాచారం మేరకు దాడులు నిర్వహించిన ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వాటిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కార్యాలయానికి రిపోర్టు చేసినట్లు ఆయన తెలిపారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి

ప్రజాశక్తి - ఓబులదేవర చెరువు

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఎడిఎ సనావుల్లా పేర్కొన్నారు. మండలంలోని బత్తినపల్లి గ్రామ రైతు శ్రీనివాసులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిని అనుసరించి పండించిన ఏ-గ్రేడ్ నమూనా 7 రకాల కూర గాయలు మొక్కజొన్న, సజ్జ, పంట పొలాలను శుక్రవారం సందర్శించారు. అదేవిధంగా రైతు అక్కులప్ప సాగు చేసిన వేరుశనగ పొలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఇలియాస్ మహమ్మద్, విఎస్ఎ భరత్, ఆత్మ ఎటిఎం మౌనిక, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

తనకల్లు : మండలంలోని రాగినపల్లికి చెందిన రైతుల లక్ష్మీపతి రెడ్డి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగుచేసిన చెండుమల్లి పూలతోటను జన జాగృతి సంస్థ ఆధ్వర్యంలో అజీమ్ ప్రేమ్ జీ, వాసన్ సంస్థ ప్రతినిధులు శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా సంస్థల ప్రతినిధులు అన్వర్ , చంద్రశేఖర్ మార్పురి వారి పల్లెలో జరుగుతున్న ఈ పి ఆర్ ఏ కార్యక్రమాన్ని పరిశీలించి సి ఆర్ పి లకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనజాగృతి సంస్థ సీఈవో బలరాం, సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు సక్రమంగా అందించండి

ప్రజాశక్తి - కొత్తచెరువు

చౌక ధాన్యపు డీలర్లు నిత్యావసర సరుకులను ప్రజలకు సక్రమంగా అందించాలని కలెక్టరేట్ డిప్యూటీ తహశీల్దార్ నవీన్ కుమార్ ఆదేశించారు. ఈ మేరకు స్థానిక బీసీ కాలనీలోని ఏడో నెంబర్ చౌక ధాన్యపు డిపోను శుక్రవారం తనిఖీ చేశారు. ప్రతినెలా ప్రజలకు సకాలంలో సరుకులను అందించాలని కోరారు. అనంతరం బీసీ హాస్టల్‌సుచ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్నం భోజన పథకం అమలును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిటి స్వాతి, వీఆర్వోలు వేణు, శ్రీనివాసులు, విఆర్ఎలు పాల్గొన్నారు.

విద్యార్థులు కంటి జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

విద్యార్థులు కంటి పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కంటి వైద్యాధికారి ఉరుకుందప్ప సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు స్కూల్ చిల్డ్రన్ కంటి పరీక్షల కార్యక్రమములో భాగంగా పాఠశాలలోని 280 మందికి కంటి పరీక్షలను నిర్వహించామన్నారు. ఇందులో ఐదుగురికి కంటిచూపు లోపం ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆ విద్యార్థులకు త్వరలోనే ప్రభుత్వం ద్వారా ఉచితంగా అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శైలజ తో పాటు టీచర్ వేణుగోపాల్, పీడీ నాగేంద్ర, ఎఎన్ఎం అక్కమ్మ, ఆశా కార్యకర్త రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి కంటిపరీక్ష చేస్తున్న వైద్యులు

పుట్టినరోజు శుభాకాంక్షలు
మా ప్రియతమ నాయకురాలు శింగనమల ఎమ్మెల్యే
బండారు శ్రావణి శ్రీ గారికి, పుట్టినరోజు శుభాకాంక్షలు
ఈశ్వర రెడ్డి, లాయర్
గుత్తా ఆదినారాయణ
చితంబర దొర
కె.చంద్రాయుడు
కీ॥శే॥ జి.భాస్కర్ రెడ్డి
టిడిపి నాయకులు
నిదనవాడ గ్రామం,
శింగనమల మండలం
ఎస్.చంద్రశేఖర్ రెడ్డి
జి.ముకుంద రెడ్డి
సి.భాస్కర్ రెడ్డి
జి.సుధీర్ రెడ్డి
జి.ప్రభాకర్ రెడ్డి
ఎల్.ఓబి రెడ్డి
జి.విశ్వనాథ్ రెడ్డి
ఎస్.నరేష్ రెడ్డి
ఎస్.రామకృష్ణా రెడ్డి
ఎల్.చంద్రశేకర్ రెడ్డి
యస్.రవికాంత్ రెడ్డి
జి.శ్రీనివాస్ రెడ్డి
జి.విజయకుమార్ రెడ్డి

పుట్టినరోజు శుభాకాంక్షలు
ప్రజా నాయకురాలు, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న
మన శింగనమల శాసన సభ్యులు
బండారు శ్రావణి శ్రీ గారికి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
ఎ.మసుద్ వలి
టిడిపి శింగనమల గ్రామ కమిటి ప్రధాన కార్యదర్శి,
31వ రేషన్ షాపు డీలర్, శింగనమల మండలం


పుట్టినరోజు శుభాకాంక్షలు
ప్రజల మనసును గెలుచుకొని ఎమ్మెల్యేగా గెలిచి..
ప్రజా క్షేత్రంలో ఉంటూ
వారి అభ్యున్నతి కోసం నిత్యం శ్రమిస్తూ..
ప్రజాసేవ పరమాధిగా శింగనమల నియోజకవర్గాన్ని
అభివృద్ధి బాటలో నడిపిస్తున్న మా శింగనమల ఎమ్మెల్యే
శ్రీ॥బండారు శ్రావణి శ్రీ గారికి,
హృదయపూర్వ జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
పి.పుల్లారెడ్డి
టిడిపి నాయకులు, పుట్లూరు

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి
44వ వార్షికోత్సవం
అన్ని వర్గాల ప్రజల అదరాభి
మానాలు చురగొంటూ
44వ వసంతంలోకి
అడుగు పెట్టిన
"ప్రజాశక్తి" దిన పత్రికకు
శుభాకాంక్షలు తెలుపుతూ..
గుమ్మడి శారదమ్మ,
సర్పంచ్,
చాలివేముల గ్రా॥
పుట్లూరు మం॥
గుమ్మడి విశ్వనాథరెడ్డి,
చాలివేముల గ్రా॥
పుట్లూరు మం॥

జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
ప్రజల మనసును పొందుతూ.. ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా క్షేత్రంలో ఉంటూ వారి అభ్యున్నతి కోసం నిత్యం
శ్రమిస్తూ.. ప్రజాసేవ పరమాధిగా శింగనమల నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న
మా శింగనమల ఎమ్మెల్యే శ్రీ॥బండారు శ్రావణి శ్రీ గారికి, హృదయపూర్వ జన్మదిన శుభాకాంక్షలు
గోవర్ధన్ రాజు
టిడిపి నాయకులు,
కడవకల్లు గ్రా॥,
పుట్లూరు మం॥
పి.వి.జయరామిరెడ్డి
టిడిపి నాయకులు,
చింతకుంట గ్రా॥,
మాజీ ఉపసర్పంచ్,
పుట్లూరు మం॥
దుబ్బర వేణుగోపాల్
టిడిపి నాయకులు,
సూరేపల్లి గ్రా॥,
పుట్లూరు మం॥
బి.ప్రసాద్ నాయుడు
టిడిపి నాయకులు,
ఓబులాపురం గ్రా॥,
పుట్లూరు మం॥
వి.నాగేష్
టిడిపి నాయకులు,
చింతకుంట గ్రా॥,
పుట్లూరు మం॥

ప్రజాశక్తికి 44వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి
44వ
వార్షికోత్సవం
వాస్తవాలను వెలుగులోకి
తీసుకొని వస్తూ...
అక్షరాయుధాలను సంధిస్తూ..
దూసుకుపోతున్న
"ప్రజాశక్తి "కి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు..
యలమ నాయుడు
మండల ఇంజనీరు,పుట్లూరు.

ప్రజాశక్తికి 44వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
వాస్తవాలను వెలుగులోకి తీసుకొని వస్తూ...
అక్షరాయుధాలను సంధిస్తూ..
దూసుకుపోతున్న "ప్రజాశక్తి "కి 44వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు..
44
వార్షికోత్సవం
ఎమ్.మాధవి (SO)
ఉపాధ్యాయ సిబ్బంది,
కె.జి.బి.వి., పుట్లూరు.

జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
Happy Birthday
ప్రజల మనసును గెలిచి..
ప్రజా క్షేత్రంలో ఉంటూ వారి అభ్యున్నతి కోసం
నిత్యం శ్రమిస్తూ..ప్రజాసేవ పరమాధిగా
శింగనమల నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో
నడిపిస్తున్న శింగనమల ఎమ్మెల్యే
బండారు శ్రావణి శ్రీ గారికి,
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
ఎమ్.పెద్దన్న, మాజీ ఉప సర్పంచ్
పసులూరు గ్రా॥, బుక్కరాయసముద్రం

జన్మదిన
శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
ప్రజల మనసును గెలిచి.. ప్రజా క్షేత్రంలో ఉంటూ వారి అభ్యున్నతి కోసం నిత్యం శ్రమిస్తూ..
ప్రజాసేవ పరమాధిగా శింగనమల నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో
నడిపిస్తున్నశింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారికి,
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
పిట్టు రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్
టిడిపి నాయకులు, పసులూరు గ్రా॥,
సాకే గంపన్న,
S.T సెల్ ఉపాధ్యక్షులు
కొత్తపల్లి గ్రా॥ పసులూరు పంచాయితీ

www.mathafoods.com
MathA ®
EVERY MOTHER'S CHOICE
Happy Birthday
BANDARU SRAVANI SREE
SAMBAR POWDER
Turmeric POWDER
Chilli POWDER
Coriander POWDER
RASAM POWDER
Mango Pickle
Spices | Masalas | Pickles | Instant Mixes | Pastes
Available at
amazon | Flipkart
Pasupala foods pvt Ltd
Matha foods Factory, Sy No 383 -1A,
Siddarampuram (V), Bukkarayasamudram (M),
Anantapur, Andhra Pradesh (A.P.), India – 515 701.